సూర్య 18వ వసంతంలోకి...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 23 సెప్టెంబర్ 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 293

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం...నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, భాద్రపద మాసం బ. పంచమి రా.9.16, భరణి ఉ.6.34, తదుపరి కృత్తిక తె.5.07 వర్జ్యం ఉ.8.42 నుంచి 10.22 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.24 నుంచి 5.13 వరకు

## బెంగాల్ వరదలపై మమత రెండో లేఖ



6 లో

- కేంద్రం వెంటనే నిధులు మంజూరు చేయాలి
- రాష్ట్రం అనుమతి లేకుండా నీటి విడుదల వల్లే అనేక జిల్లాలు నీట మునిగాయి
- రాష్ట్ర అభిప్రాయాలను కనీసం గౌరవించలేదు

## రాహుల్ దేశాన్నే వ్యతిరేకిస్తున్నారు



6 లో

- ఈ ప్రవర్తనను దేశ ప్రజలు ఎప్పటికీ క్షమించరు
- మోడీ గొప్పతనాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తించాలి
- భారత్ ఎప్పుడూ దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలుపుతోంది

### భారత్‌కు అమెరికా అత్యాధునిక
# కిల్లర్ డ్రోన్‌లు

- భారత్ - అమెరికా మధ్య కీలక ఒప్పందం
- జెట్ ఇంజిన్‌లు, మందుగుండు సామగ్రి, ఆయుధాల తయారీపై రోడ్ మ్యాప్
- రోబోటిక్స్, భారత సముద్ర రక్షణ ఇంజనీరింగ్, భద్రతకు మానవరహిత ఉపరితల వాహనాల ఉత్పత్తి
- 297 పురాతన వస్తువులను ఇండియాకు తిరిగి ఇచ్చిన అమెరికా
- క్వాడ్ సమ్మిట్‌లో ప్రధాని మోడీపై ప్రపంచ నేతల ప్రశంసలు



6 లో

ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పర్యటనలో కీలక ఒప్పందాలు జరిగాయి. ప్రధాని హోదాలో మోడీ తొమ్మిదో సారి అమెరికాలో పర్యటిస్తున్నారు. మూడు రోజుల అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ న్యూయార్క్‌లో మోడీ అండ్ యూఎస్ ప్రోగ్రెస్ టుగెదర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. నసావు వెటరన్స్ మెమోరియల్ కొలీజియం వేదికగా నిలిచింది. అంతకు ముందు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దంపతులతో ప్రధాని మోడీ సమావేశమయ్యారు. భారత్ నుంచి అపురూపమైన బహుమతులను బైడెన్ దంపతులకు బహుకరించారు.

# పాక్‌తో చర్చల్లేవ్

- ఉగ్రవాదాన్ని పాతి పెడతాం
- 30 ఏళ్లుగా ఉగ్రవాదం వల్ల 40 వేల మంది చనిపోయారు
- బుల్లెట్‌కు బుల్లెట్ తోనే సమాధానం
- ఉగ్రవాదం అంతమయ్యే వరకు పాకిస్థాన్‌తో ఎలాంటి చర్చలు జరిపేది లేదు
- ఆర్టికల్ 370ని ఏ శక్తీ తిరిగి తీసుకురాలేదు
- ప్రతిపక్షాలపై కేంద్రమంత్రి అమిత్ షా విమర్శలు

ఉగ్రవాదం అంతం అయ్యే వరకు పాకిస్థాన్తో చర్చలు ఉండవని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. రద్దు అయిన 370 అధికరణాన్ని తిరిగి తీసుకువస్తామన్న ప్రతిపక్షాల ప్రకటనలపై షా తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాల వైఖరిని వ్యతిరేకించారు. అంతేకాకుండా రాళ్లు రువ్వేవాళ్లను జమ్మూకశ్మీర్లో ఎప్పటికీ విడుదల చేయబోమని అన్నారు.



6 లో

## శ్రీవారి లడ్డూ వివాదంపై సుప్రీంలో పిటిషన్

- సిట్‌తో దర్యాప్తు చేసేలా ఆదేశించాలని పిల్
- హిందూ సేన అధ్యక్షుడు సుర్జిత్ సింగ్ యాదవ్ పిటిషన్
- హిందూ మతాన్ని అపహాస్యం చేసి మనోభావాలను దెబ్బతీశారు
- ఈ కేసు ప్రజల ప్రయోజనాలతో ముడిపడి ఉంది



6 లో

### ప్రజల ఆకాంక్షలకు
## అనుగుణంగా ప్రభుత్వం

- ముసునూరు మండలంలోని పలు గ్రామాలలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



3 లో

## ప్రధాని మోడీకి జగన్ లేఖ

- తిరుమల లడ్డూ వ్యవహారంలో గత ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు
- వాస్తవాలు వెలికితీయాలంటూ ప్రధాని మోడీని కోరిన జగన్
- కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని వెల్లడి




2 లో

# పనిచేసేవారికే పదవులు

### పార్టీకి కార్యకర్తలే బలం...వారి త్యాగాలను మర్చిపోలేం

- త్వరలోనే నామినేటెడ్ పదవుల భర్తీ
- ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం
- 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు అంటున్నారు
- ప్రతి ఇంటికెళ్లి ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించండి
- దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు
- గత ప్రభుత్వం టీటీడీ ప్రసాదంలో జంతు కొవ్వు వినియోగించి ప్రజల మనోభావాలు దెబ్బతీసింది... దోషులను వదిలిపెట్టం
- కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు నాయుడు

టీడీపీ కార్యకర్తలే బలం. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు, నేతల త్యాగాలను విస్మరించము అని చెప్పారు. కార్యకర్తలకు ఇచ్చే ప్రమాద బీమాను రూ.2 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచామన్నారు. పార్టీ స్కిల్ డెవలప్‌మెంట్, ఎంపవర్‌మెంట్ విభాగం ద్వారా యువతకు వివిధ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.




7 లో

## అంతా ఇంతే!




వందరోజుల పాలన కానుకగా మనకు తిరుపతి లడ్డూ దొరికింది సార్

### తిరుమల లడ్డూ తయారీలో
# కల్తీ దుర్మార్గం

- గత పాలకుల హయాంలో జంతు అవశేషాలతో కల్తీ అయిన నేతితో చేసిన తిరుమల లడ్డూలు అయోధ్య రామ జన్మభూమికి పంపారు
- హిందువుల మనోభావాలను దెబ్బతీసిన ఏ ఒక్కరిని వదిలిపెట్టం
- తప్పు చేసిన వారిని జగన్ ఏ విధంగా సమర్థిస్తారు?
- ఇదే ఒక చర్చికి అపవిత్రం జరిగితే జగన్ ఊరుకుంటారా?
- తిరుమలలో అపవిత్ర చర్యలకు పాల్పడ్డవారి గురించి క్యాబినెట్, అసెంబ్లీలో చర్చించి బాధ్యులపై కఠిన చర్యలు
- ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన అనంతరం మీడియాతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



2 లో

తిరుమల పుణ్యక్షేత్రంలో శ్రీవారికి నైవేద్యంగా సమర్పించే మహాప్రసాదం లడ్డూను కల్తీ చేయడం దుర్మార్గమైన చర్య అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డూకు వినియోగించిన నెయ్యిలో బీఫ్ ఫ్యాట్, పంది కొవ్వు, చేప నూనె, సోయా, సన్ ఫ్లవర్ లాంటి ఇతర నూనెలు ఉన్నట్లు ఎన్‌డీడీబీ సీఏఎల్‌ఎఫ్ ల్యాబ్ నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. వైసీపీ పాలన కాలంలో ఇలాంటి నేతిని వినియోగించి తయారు చేసిన లక్ష లడ్డూలను శతాబ్దాలుగా పోరాటం చేసి సాధించుకున్న రామ జన్మభూమి మందిరానికి తిరుమల తిరుపతి దేవస్థానం పంపి చాలా పెద్ద తప్పు చేసిందని అన్నారు.

### అభివృద్ధి పథంలో
## కూటమి ప్రభుత్వం



2 లో

- నిడదవోలులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దుర్గేష్
- 100 రోజుల కూటమి ప్రభుత్వ పాలనను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించిన మంత్రి
- ప్రజల ఆమోదంతో ఇంటింటికి వెళ్లి 'ఇది మంచి ప్రభుత్వం' స్టిక్కర్లను గోడకు అతికించిన మంత్రి

## మండలిలో భారత్‌కు అమెరికా మద్దతు



6 లో

- కోల్‌కతాలో సెమీకండక్టర్ ప్లాంటు
- ప్లాంటుకు అవసరమైన టెక్నాలజీని అమెరికా సైన్యం, రక్షణశాఖలు సమకూరుస్తాయి
- ఈ ప్లాంటులో తొలివిడతలో దాదాపు 50వేల యూనిట్ల ఉత్పత్తి
- ప్రధాని మోడీతో ద్వైపాక్షిక చర్చల వివరాలు వెల్లడించిన బైడెన్

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ప్రాయశ్చిత్త దీక్ష చంద్రబాబు చెయ్యాలి : అంబటి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారంలో ఏపీలో అధికార ఎన్డీయే కూటమి పార్టీలకు, వైసీపీకి మధ్య రగడ కొనసాగుతుంది. చంద్రబాబు కావాలనే ఈ కుట్ర చేశారని వైసీపీ నేతలు మండిపడుతున్నారు. తాజాగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంపై బీజేవైఎం కార్యకర్తల దాడి యత్నాన్ని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఖండించారు. ప్రజాస్వామ్యవాదులందరూ కూడా ఈ ఘటన వెనుక ఉన్నకుట్రను పరిశీలించాలన్నారు. చంద్రబాబువి నీచ రాజకీయాలు వెంకటేశ్వరస్వామి సాక్షిగా చంద్రబాబు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని అంబటి మండిపడ్డారు. టీటీడీ లడ్డూ తయారీలో వినియోగించే నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందన్న దానిపై, ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు, పురందేశ్వరి, లోకేష్, పవన్ కల్యాణ్‌తో పాటు, ఎల్లో మీడియా దారుణ ఆరోపణ చేస్తోందని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. చంద్రబాబు ఆధారాలు చూపించు ఇదంతా టీడీపీ, బీజేపీ డైవర్షన్ పాలిటిక్స్ అని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నుంచి దృష్టి మళ్లించడం కోసమే ఇలా చేస్తున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు. తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూ నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారని చంద్రబాబు ఆరోపిస్తున్నారని.. దానికి ఆధారాలు చూపించాలని నిలదీశారు. అందుకు వారు చూపిస్తున్న ఎన్డీడీబీ రిపోర్టు గత జూలై 23న వచ్చిందన్న ఆయన, అప్పుడు సీఎంగా ఉన్నది చంద్రబాబే అని గుర్తు చేశారు. టీటీడీ ఈవో వ్యాఖ్యలు అప్పుడలా.. ఇప్పుడిలా అదే రిపోర్టుకు సంబంధించి, ఆనాడు మీడియాతో మాట్లాడిన టీటీడీ ఈఓ, లడ్డూ తయారీ కోసం కాంట్రాక్ట్ సంస్థ పంపిన నెయ్యి నాణ్యత పరీక్షిస్తే.. అందులో వెజిటబుల్ ఆయిల్, వనస్పతి కలిపినట్లుగా తేలిందని, ఆ నెయ్యిని రిజెక్ట్ చేశామని, ఇంకా ఆ సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెడుతున్నామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ తర్వాత లడ్డూపై చంద్రబాబు ఆరోపణల తర్వాత, టీటీడీ ఈఓ, మాట మార్చారని గుర్తు చేశారు.

# తిరుమల లడ్డూ తయారీలో కల్తీ దుర్మార్గమైన చర్య



● గత పాలకుల హయాంలో జంతు అవశేషాలతో కల్తీ అయిన నేతితో చేసిన తిరుమల లడ్డూలు అయోధ్య రామ జన్మభూమికి పంపారు ● హిందువుల మనోభావాలను దెబ్బతీసిన ఏ ఒక్కరిని వదిలిపెట్టం ● తప్పు చేసినవారిని జగన్ ఏ విధంగా సమర్థిస్తారు? ● ఇదే ఒక చర్చికి అపవిత్రం జరిగితే జగన్ ఊరుకుంటారా? ● తిరుమలలో అపవిత్ర చర్యలకు పాల్పడ్డవారి గురించి క్యాబినెట్, అసెంబ్లీలో చర్చించి బాధ్యులపై కఠిన చర్యలు ● ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన అనంతరం మీడియాతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ● గుంటూరు జిల్లా నంబూరు శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో దీక్ష మాలధారణ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల పుణ్యక్షేత్రంలో శ్రీవారికి నైవేద్యంగా సమర్పించే మహాప్రసాదం లడ్డూను కల్తీ చేయడం దుర్మార్గమైన చర్య అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డూకు వినియోగించిన నెయ్యిలో బీఫ్ ఫ్యాట్, పంది కొవ్వు, చేప నూనె, సోయా, సన్ ఫ్లవర్ లాంటి ఇతర నూనెలు ఉన్నట్లు ఎన్‌డీబీ సీఏఎల్ఎఫ్ ల్యాబ్ నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. వైసీపీ పాలన కాలంలో ఇలాంటి నేతిని వినియోగించి తయారు చేసిన లక్ష లడ్డూలను శతాబ్దాలుగా పోరాటం చేసి సాధించుకున్న రామ జన్మభూమి మందిరానికి తిరుమల తిరుపతి దేవస్థానం పంపి చాలా పెద్ద తప్పు చేసిందని అన్నారు. హిందువులు మహాప్రసాదంగా భావించే లడ్డూకు వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు కలపడం నీచమైన చర్య అని, ప్రతి హిందువు, ధర్మాన్ని పాటించే ప్రతీ వ్యక్తి దీన్ని ఖండించి పోరాడాల్సిన అవసరం ఉందని పునరుద్ఘాటించారు. దీనిపై కేబినెట్, అసెంబ్లీలో చర్చించి దోషులను కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు.

వైసీపీ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో ఉపయోగించిన నెయ్యి కల్తీ జరిగినట్టు నిర్ధారణ అయిన నేపథ్యంలో ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. గుంటూరు జిల్లాలోని నంబూరులో ఉన్న శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి ఆలయానికి ఆదివారం ఉదయం వెళ్లి దీక్ష తీసుకున్నారు. తిరుపతి లడ్డూ ప్రసాదం అపవిత్రమైన నేపథ్యంలో క్షమించమని వెంకటేశ్వర స్వామిని కోరుతూ ఆయన దీక్ష మాలధారణ తీసుకున్నారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తిరుమలను హిందువులు పరమ పవిత్ర పుణ్యక్షేత్రంగా భావిస్తారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ సంస్కరణల పేరుతో చాలా మార్పులు చేసింది. స్వామివారి పూజా విధానాలను మార్చేశారు. శ్రీవాణి ట్రస్టు పేరుతో రూ.10 వేలు వసూలు చేశారు. ఐదుగురు కుటుంబ సభ్యులు స్వామివారి దర్శనానికి వస్తే రూ.50వేలు వసూలు చేసి బిల్లు మాత్రం రూ. 500 చొప్పునే ఇచ్చారు. నాతోపాటు చాలా మంది రాజకీయ నాయకులు దీనిపై ప్రస్తావించాం. తప్పు జరుగుతుందని వేలెత్తి చూపినా వైసీపీ నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదు.

**ఏ మతమైనా మనోభావాలు దెబ్బతినకూడదు**

వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమలలో చాలా అవకతవకలు జరిగాయి. ప్రసాదాల నాణ్యత తగ్గిపోయింది. శ్రీవారి లడ్డూను హిందువులు మహాప్రసాదంగా భావిస్తారు. ఆ మహా ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారు. అయితే ఈ స్థాయిలో కల్తీ జరుగుతోందని ఊహించలేదు. దారుణం ఏమిటంటే శతాబ్దాలుగా పోరాటం చేసి సాధించుకున్న రామ జన్మభూమి మందిరానికి ఇదే నెయ్యితో చేసిన లక్ష లడ్డూలు పంపించారు. ఇప్పుడు రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో కూడా ప్రసాదాల నాణ్యతపై చర్చ జరుగుతోంది.

గత ప్రభుత్వ పాలన కాలంలో 219 ఆలయాలను అపవిత్రం చేశారు. రథాలు తగలబెట్టారు. రామ తీర్థం ఆలయంలో రాముడి విగ్రహానికి శిరచ్ఛేదం చేస్తే ఆనాడు పోరాడాం. ఏ మతమైనా మనోభావాలు దెబ్బ తినకూడదు. రామతీర్థం ఘటనపై అందరూ బయటకు రావాలని కోరితే చిలకలూరిపేట నుంచి ముస్లిం సోదరులు బయటకు వచ్చి మద్దతు ఇచ్చారు. రాజకీయ లబ్ధి కోసం చేస్తున్నామని వైసీపీ మాట్లాడుతోంది. రామతీర్థం దేవుడి విగ్రహం ధ్వంసం చేసినప్పుడే రోడ్డు మీదకు వచ్చేవాడిని. ఆ రోజు రాజకీయం చేయలేదు. అన్ని మతాలను సమానంగా చూస్తాను కనుకే సంయమనం పాటించాను. రామతీర్థం దోషులను పట్టుకొని శిక్షించాలని కోరితే పట్టుకోలేకపోయారు.

**వైసీపీ తప్పులకు ఫుల్ స్టాప్ పెట్టాలి**

దాడులు జరుగుతున్నప్పుడు చూస్తూ కూర్చుకోడం కూడా తప్పే. ధర్మాన్ని పాడు చేసే హక్కు ఎవరికి లేదు. పగ, ప్రతీకారం తీర్చుకునే ప్రభుత్వం కాదు మాది. వైసీపీకి తప్పులు చేయడం అలవాటు అయింది. దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాలి. నెయ్యి కల్తీపై గత టీటీడీ బోర్డు బాధ్యత వహించాలి. ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి, ఇతర పాలక వర్గంపై విచారణ జరగాలి, తప్పు ఎవరు చేశారో బయటకు తీయాలి. మాది కక్ష సాధింపు ప్రభుత్వం కాదు. అలాగే ఎవరైనా తప్పులు చేస్తే ఉపేక్షించే ప్రభుత్వం కూడా కాదు. టీటీడీ బోర్డు ఉన్నది ధర్మాన్ని పరిరక్షించడానికి మాత్రమే... దర్శనం టిక్కెట్లు మీ వారికి ఇచ్చుకోవడానికో, మీ ఇష్టానికి కాంట్రాక్టులు ఇవ్వడానికో కాదు. టీటీడీ బోర్డులో తప్పులు చేస్తూ, శ్రీవారిని అపవిత్రం చేస్తాం. మీరు మాట్లాడకూడదు అంటే కుదరదు. కచ్చితంగా కోపాలు వస్తాయి. మేము మాట్లాడతాం. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులను ప్రశ్నిస్తాం, ఖండిస్తాం, చర్యలు తీసుకుంటాం.

**జగన్ ఎలా సమర్థిస్తారు?**

తప్పులు చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా జగన్ వారిని ఎలా సమర్థిస్తారు? కోట్ల మంది హిందువులు స్వీకరించే ప్రసాదాన్ని అపవిత్రం చేస్తారా? దోషులకు శిక్ష పడాల్సిందే. చర్చి, మసీదులో ఇలా జరిగితే దేశం అల్లకల్లోలం అయిపోయేది. ప్రపంచం అంతా మాట్లాడేది. గ్లోబల్ న్యూస్ అయ్యేది. అదే హిందువులకు జరిగితే మాట్లాడకూడదా..? సెక్యూలర్ వ్యవస్థకు విఘాతం కలుగుతుందా..? హిందువులకు మనోభావాలు ఉండవా..? ఏ మతంపై దాడి జరిగినా ఇలాగే స్పందిస్తాం. గత ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని సూటిగా అడుగుతున్నాను. తిరుమలలో జరిగిన విధంగా ఒక చర్చికి అపవిత్రం జరిగితే ఊరుకుంటావా? ఒక మసీదుకు జరిగితే ఊరుకుంటావా? మరి తిరుమలలో అపవిత్రం జరిగితే ఎందుకు మాట్లాడకూడదు అంటున్నారు? మేము మాట్లాడతాం, మేము హిందూ, ముస్లిం, క్రిస్టియన్ ఏ మతం మీద దాడి జరిగినా మాట్లాడతాం, సనాతన ధర్మంపై దాడి జరిగినా మాట్లాడుతాను. తిరుమల ఘటనలో దోషులకు కఠిన శిక్ష పడాల్సిందే. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేస్తున్నాను... గత ప్రభుత్వ హయంలో టీటీడీలో జరిగిన అవకతవకలు, అక్రమాలు, అపచారాలపై విచారణ జరగాలి, దోషులను శిక్షించాలి. నిన్న మీడియా ప్రతినిధులు సీబీఐకి ఈ కేసు తీసుకువెళ్తారా అని అడిగారు, క్యాబినెట్ లో చర్చ జరిగే విధంగా చూసి, దీనిపై నిర్ణయం తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా మేము సహకరిస్తాం. తిరుమలలో జరిగిన ఘటన ఇంకెప్పుడు భవిష్యత్తులో జరగకుండా చూసేలా మా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

**కల్తీ జరుగుతుంటే హిందూ అధికారులు ఎందుకు మాట్లాడలేదు?**

తిరుమలో ప్రతి రోజు దాదావు 15వేల కిలోల నెయ్యి వినియోగిస్తారు. ఒక కిలో నెయ్యి తయారీకి దాదావు రూ.వెయ్యి ఖర్చవుతుంది. అలాంటిది రూ.360కే వస్తుందని ఒక మధ్యవర్తి చెబితే క్వాలిటీ చెక్ చేయకుండా ఎలా తీసుకుంటారు.? స్వామివారి ప్రసాదంలో కల్తీ జరుగుతుంటే హిందూ అధికారులు, బోర్డు సభ్యులు ఎందుకు మాట్లాడలేదు. వైసీపీ అంటే భయమా? లేక సుబ్బారెడ్డి అంటే భయమా? ఉద్యోగులు మౌనంగా ఉండి మహా అపరాధం చేశారు. ఈ అపరాధంతో నాకు సంబంధం లేకపోయినా ప్రాయశ్చిత్త దీక్ష తీసుకుంటున్నాను అన్నారు.

**పవన్ కల్యాణ్ కి పూర్ణకుంభ స్వాగతం**

ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టేందుకు నంబూరులోని శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి వారి దేవాలయానికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి, అమ్మవార్లకు పవన్ కళ్యాణ్ పట్టు వస్త్రాలు సమర్పించారు. వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. ఈ దీక్ష 11 రోజులపాటు కొనసాగనుంది. దీక్ష ముగిసిన అనంతరం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటారు. అంతకు ముందు పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ కి పూల వర్షంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్ర మంలో శాసనమండలి సభ్యులు పిడుగు హరిప్రసాద,, జనసేన నేతలు కళ్యాణం శివ శ్రీనివాస్, అమ్మిశెట్టి వాసు, శ్రీ బండ్రెడ్డి రామకృష్ణ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వంద రోజుల్లో అభివృద్ధి పథంలో కూటమి ప్రభుత్వం

● నిడదవోలులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దుర్గేష్ ● 100 రోజుల కూటమి ప్రభుత్వ పాలనను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించిన మంత్రి ● ప్రజల ఆమోదంతో ఇంటింటికి వెళ్లి 'ఇది మంచి ప్రభుత్వం' స్టిక్కర్లను గోడకు అతికించిన మంత్రి ● 100 రోజుల ప్రభుత్వ ప్రగతిని తెలియజేసే కరపత్రాలు పంపిణీ ● తీరుగూడెం సభలో నిడదవోలు పట్టణానికి వరాల జల్లు కురిపించిన మంత్రి కందుల దుర్గేష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నిడదవోలు: సంక్షేమం, అభివృద్ధి బాటలో కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన సాగిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి100 రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఆదివారం 'ఇది మంచి ప్రభుత్వం' అనే కార్యక్రమాన్ని మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలులో నిర్వహించారు.. కార్యక్రమంలో భాగంగా నిడదవోలు నియోజకవర్గంలోని జ్యోతి కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, సుబ్బరాజుపేటలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ వందరోజుల ప్రగతిని, సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజలకు వివరించారు.. ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజల సంతృప్తి స్థాయిని తెలుసుకొని ప్రజా ఆమోదంతో ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను గోడకు అతికించారు. ప్రజలందరి సమక్షంలో కేక్ కట్ చేసి 100 రోజుల ప్రభుత్వ ప్రగతిని తెలియజేసే కరపత్రాలు పంపిణీ చేశారు.. వాడవాడలో తిరుగుతూ మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, రైతులు, విద్యార్థులతో మాట్లాడిన మంత్రి దుర్గేష్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు విని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతేగాక భారీ వర్షాల కారణంగా నిడదవోలు మండలంలోని కోరుపల్లి, విజ్జేశ్వరం, నిడదవోలు లో పాక్షికంగా దెబ్బతిన్న 5 గృహాలకు సంబంధించి ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం, ఒక్కో కిలో చొప్పున కందిపప్పు ,పంచదార, పామ్ ఆయిల్, రెండు కిలోల చొప్పున ఉల్లిపాయలు,బంగాళదుంపలను ఆయా కుటుంబాలకు మంత్రి కందుల దుర్గేష్ అందజేశారు. స్థానికంగా అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఘన నివాళులర్పించి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా తీరు గూడెంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు, ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ,సంక్షేమాన్ని అందిస్తూ ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుందని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సామాజిక భద్రత పెన్షన్లను పెంచిందని గుర్తుచేశారు. గత ప్రభుత్వం రూ. 2000 నుండి రూ. 3000 కి పెన్షన్ పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకుంటే కూటమి ప్రభుత్వం కేవలం 15 రోజుల్లోనే పెన్షన్ ను నాలుగు వేలకు పెంచి ప్రజలకు ఒకటవ తేదీనే గుమ్మం వద్ద అందించింది అన్నారు. అంతేగాక ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్ నుంచి పెంచిన పెన్షన్ లను జూలైలో ప్రజలకు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. పేదలకు పట్టెడన్నం పెట్టే అన్నా క్యాంటీలను పునరుద్ధరించామని తద్వారా పేద ప్రజల కడుపు నింపుతున్నామన్నారు. 16,000 కు పైగా పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటన చేశామని తెలిపారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలన్న ఉద్దేశంతో దీపావళి నుండి ప్రజలకు మూడు ఉచిత సిలిండర్లు అందజేయనున్నామన్నారు.. త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణం హామీని కూడా నెరవేరుస్తామన్నారు.. ఈ సందర్భంగా నిడదవోలు పట్టణానికి మంత్రి వరాల జల్లు కురిపించారు. నిడదవోలు పట్టణంలో ఇప్పటికే ఒక మినీ స్టేడియం మంజూరు చేశామని, త్వరలోనే దానిని అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. స్థానిక ఆసుపత్రిని 100 పడకల హాస్పిటల్ గా తీర్చిదిద్దుతామన్నారు. తద్వారా అవసరమైన వైద్యులు, సిబ్బంది వస్తారని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని స్పష్టం చేశారు. జల్ జీవన్ మిషన్ ద్వారా గోదావరి జలాలను పట్టణంలోకి తీసుకువస్తామని మంత్రి పేర్కొన్నారు.. పట్టణానికి సమర్థవంతంగా పనిచేయగలిగే కమిషనర్ వచ్చారని ఈ సందర్భంగా కొనియాడారు. నిడదవోలు పట్టణం అభివృద్ధి కోసం రాబోయే రోజుల్లో ఆర్థిక సంఘం నిధులు, ప్రభుత్వం తరఫున వచ్చే నిధులు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. త్వరలోనే టిడ్కో ఇళ్లు, డ్రైనేజీలు, రోడ్లు, పారిశుద్ధ్యం వంటి పలు సమస్యలపై దృష్టి సారించి పరిష్కారం చూపిస్తామన్నారు.

ఎన్నికలకు ముందు తాను ఎమ్మెల్యే అని అనిపించుకోవడం కన్నా ప్రజల సేవకుడనని అనిపించుకోవడమే ఇష్టమని చెప్పానని, ఇప్పుడు ప్రజా సేవ చేస్తూ ఆ మాట నిజం చేసుకుంటున్నందుకు సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.రాబోయే ఐదేళ్లలో ప్రజల బాగోగులు చూస్తామని, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ప్రజలంతా మంచి మనసుతో, అమృత హస్తాలతో కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రభుత్వం పది కాలాలపాటు సంక్షేమ పాలన అందించాలని సంకల్పించాలన్నారు.. తన విజయానికి కారణమై ఎమ్మెల్యేను చేసి మంత్రిగా అవకాశం కల్పించిన నిడదవోలు పట్టణ ప్రజలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సంకల్పం సిద్ధించే దిశగా పని చేస్తామన్నారు. ఇది పేదల ప్రభుత్వం-ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల సాక్షిగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సభలో నినదించారు.

గత ప్రభుత్వ తీరును తప్పుబడుతూ మంత్రి దుర్గేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచంలో వాటికన్ సిటీ తర్వాత అత్యధిక భక్తులు తిరుమల తిరుపతి క్షేత్రానికి వస్తారని తెలిపారు. అలాంటి పరమ పవిత్రమైన క్షేత్రమైన తిరుమల లడ్డులో నాణ్యత లోపించిన నెయ్యి, కల్తీ నెయ్యిని వాడారని అన్ని చోట్ల వినబడుతుంది అన్నారు. గత ప్రభుత్వం సాక్షాత్తు వెంకటేశ్వర స్వామికి అపచారం తలపెట్టింది అన్నారు. గత ప్రభుత్వ దుర్మార్గ పాలనను గుర్తించి, భగవంతుడు శిక్షించి ఇంటికి పంపించాడని విమర్శించారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినేలా పవిత్ర తిరుమల లడ్డు అపవిత్రమైన కారణంగా సమాజం మొత్తానికి ఇబ్బంది కలుగుతుందని భావించి, రాష్ట్ర ప్రజలకు ఇబ్బంది కలగకూడదన్న ఆలోచనతో, ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలన్న సదుద్దేశంతో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 11రోజులపాటు ప్రాయశ్చిత్త దీక్ష కూర్చొని ప్రజలను కాపాడాలని వేడుకుంటున్నారన్నారు.కేవలం హిందూ మతానికి ఇబ్బంది కలిగిందనే కాదు, ముస్లిం, క్రైస్తవం.. ఇలా ఏ మతానికి ఇబ్బంది కలిగినా ప్రభుత్వం ఇదే విధంగా స్పందించాలన్నారు.. ఆ బాధ్యత తెలిసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. సింహాచలంలో కూడా ఇదే పరిస్థితి నెలకొందని వార్తలు వస్తున్నాయన్నారు. గత ప్రభుత్వ బండారం బయట పెట్టామన్న ఉద్దేశంతో డైవర్షన్ పాలిటిక్స్ కి కొందరు తెరతీసారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతుందన్నారు.

# ఏ విచారణకైనా సిద్ధమే

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : శ్రీవారి లడ్డు తయారుకి వాడే నెయ్యి కల్తీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ఆరోపణలు, నిరూపించాలని అందుకు ఏ విచారణకైనా సిద్ధమేనని టిటిడి మాజీ ఛైర్మన్ భూమి కరుణాకర్ రెడ్డి సవాల్ విసిరారు. తిరుపతిలోని నివాసం వద్ద ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి హయాంలోనే ఆధ్యాత్మికతను విస్తృతంగా ప్రచారం చేసేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టామని, దేవుడి పవిత్రతను కాపాడేందుకు అనేక చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ఎస్వీబీసీ తెచ్చింది, దళిత గోవిందం, కళ్యాణమస్తు, ప్రపంచవ్యాప్తంగా శ్రీవారి కల్యాణోత్సవాలు నిర్వహణ, వేద విశ్వవిద్యాలయం ఏర్పాటు, దేశంలోని 75 మంది ప్రముఖ మఠాధిపతులు, పీఠాధిపతులతో వేద విజ్ఞాన సదస్సు నాలుగు సార్లు నిర్వహించామని గుర్తు చేశారు. ఇదే



చంద్రబాబు నాయుడు తొలిసారి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అతనికి అత్యంత ప్రీతిపాత్రమైన వ్యక్తులు మద్రాస్ కు చెందిన నల్లిని స్టోర్స్ ద్వారా కొండపైన వ్యభిచారం చేయించారని ఆరోపించారు. ఇలాంటి వ్యక్తి తమపై అభాండాలు వేయడం విడ్డూరంగా ఉందన్నారు.

# బంగాళాఖాతంల్లో అల్పపీడనం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఐఎండి సూచనల ప్రకారం రెండు ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో సోమవారానికి పశ్చిమ మధ్య బంగాళాఖాతం మరియు పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. దీని ప్రభావంతో సోమ, మంగళ, బుధవారాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగిలినచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశు-గొర్రెల కాపరులు చెట్లు క్రింద, పోల్స్, టవర్స్ క్రింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సూచించారు. రానున్న మూడు రోజులు వాతావరణం క్రింది విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ వివరించారు.


23 సెప్టెంబర్, సోమవారం

పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

శ్రీకాకుళం, విజయనగరం,కాకినాడ, తూర్పుగోదావరి, వైయస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

★ విశాఖపట్నం, అనకాపల్లి, కోనసీమ, పశ్చిమగోదావరి మరియు నెల్లూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## వరద బాధితులకు 25న పరిహారం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో వరద బాధితులకు పరిహారం విడుదలపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన వారికి ఈ నెల 25న పరిహారం పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎన్యుమరేషన్ ప్రక్రియ, పరిహారం చెల్లింపుపై చంద్రబాబు ఇవాళ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఇప్పటికే వరద నష్టంపై అంచనా ప్రక్రియ పూర్తి అయినట్లు అధికారులు చంద్రబాబుకు తెలియజేశారు. దీంత ఈ నెల 25న బాధితుల అకౌంట్లలోకి పరిహారం డబ్బులు జమచేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వరదల్లో దెబ్బతిన్న వాహనాల ఇన్సూరెన్స్ కూడా త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## ప్రధాని మోడీకి జగన్ లేఖ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల లడ్డూ వ్యవహారంలో తమపై తీవ్ర ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. శ్రీవారి లడ్డూ కల్తీ అంశంలో నిజానిజాలు వెలికితీయాలని తన లేఖలో కోరారు. చంద్రబాబు అసత్య ప్రచారాలు చేస్తున్నాడంటూ ఆరోపించారు. 100 రోజుల అసమర్థ పాలన నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే లడ్డూ వివాదాన్ని తెరపైకి తెచ్చారని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. ఈ వివాదంతో కోట్లాది మంది శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని, తిరుమల సంప్రదాయాలపై అపోహలు పెంచే విధంగా ప్రచారం చేస్తున్నారని వివరించారు. ఇది ఎంతో సున్నితమైన అంశం అని, దీన్ని రాజకీయాల కోసం వాడుకుంటున్నారని జగన్ తన లేఖలో విమర్శించారు. చంద్రబాబు తన రాజకీయ అవసరాల కోసం ముఖ్యమంత్రి పదవికి అప్రదిష్ఠ తెచ్చేలా వ్యవహరిస్తున్నారని, టీటీడీ ప్రతిష్ఠను దిగజార్చిన చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలని ప్రధాని మోదీని కోరారు.

## ఏచూరిని కోల్పోవడం కాంగ్రెస్‌కు లోటు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏచూరిని కోల్పోవడం ఒక్క వామపక్షాలకే కాదు కాంగ్రెస్ పార్టీకి కూడా తీరని లోటు అని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షర్మిల అన్నారు. ఆదివారం విజయవాడలోని ఎంబివికె భవన్‌లో నిర్వహించిన సీతారాం ఏచూరి సంతాప సభలో ఆమె మాట్లాడుతూ లౌకికవాది, మానవతావాది, మేధావి సీతారాం ఏచూరి అని అన్నారు. పార్లమెంటులో ఆయన చేసిన ప్రసంగాలైనా, వాస్తవాలను డేటాతో సహా ఆయన చేసిన వాదనలైనా మరిచిపోలేమని అన్నారు. ఆయనకు ఉన్నత పార్లమెంటేరియన్ అవార్డు కూడా వచ్చిందన్నారు. ఆయన ఆలోచనలు, ఆయన రాసిన ఆర్టికల్స్ కూడా చదివితే చాలు గుర్తుండిపోయేలా ఉంటాయన్నారు. ఏచూరికి కాంగ్రెస్ పార్టీకి ఉన్న బంధం ఏనాటిదోనన్నారు. 2004 యుపిఎ ఏర్పాటులో ఏచూరి పాత్ర కీలకమన్నారు. ఆ తరువాత కూడా ఆ ప్రభుత్వం నిలబడటానికి ఆయన చేసిన కృషి, మిగతా పార్టీలతో వచ్చిన విభేదాల్లో చర్చలు జరపడంలో ఆయన పాత్ర కీలకమన్నారు. ఇప్పుడున్న ఇండియా బ్లాక్ కు కూడా ఏచూరి ఎంతో కృషి చేశారన్నారు. ఏచూరిని కోల్పోవడం ఒక్క వామపక్షాలకే కాదు కాంగ్రెస్ పార్టీకి కూడా తీరని లోటు అని అన్నారు. ఏచూరి మరణవార్త విని రాహుల్ గాంధీ అనిన మాటలను గుర్తు చేసుకున్నారు. హి ఈజ్ ద ప్రొటెక్టర్, ఆఫ్ ది ఐడియా ఆఫ్ ఇండియన్ అన్నారు. హి హేజ్ ఎ డీప్ అండర్ స్ట్రాండింగ్ ఆఫ్ అవర్ కంట్రీ అని ఎంతో అద్భుతంగా చెప్పారని అన్నారు. రాజశేఖర రెడ్డికి కూడా ఏచూరి అంటే అపారమైన గౌరవం అని అన్నారు. ఆయన గురించి ఎంతో గొప్పగా చెప్పేవారని అన్నారు. ఆయనను కలిసినప్పుడల్లా ఒక మార్క్ మిగిలిపోయేదన్నారు. మన దేశంలో ప్రజాస్వామ్యం నిలబడాలంటే ఒక లౌకిక ప్రభుత్వం అవసరం అని నమ్మిన వ్యక్తి ఏచూరి అని అన్నారు. బిజెపి మీద ఆయన చేసిన పోరాటం తమకు కూడా ఆదర్శమేనన్నారు. ఈరోజుల్లో వ్యాపారాల కోసం, మనుగడ కోసం, స్వార్థం కోసం పార్టీలు మారుతున్న నేటి కాలంలో ఏచూరి మొదటి నుండి చివరి రోజు వరకు నమ్మిన సిద్ధాంతం కోసం, ప్రజల కోసం, వారి హక్కుల కోసం చేసిన రాజకీయ ప్రస్థానం, ఆయన వ్యక్తిత్వం ఈ తరానికే కాదు రాబోయే ఎన్నో తరాలకు ఒక స్ఫూర్తి అని చెప్పారు. విలువలు, మనుషులే ముఖ్యం తప్ప పార్టీలు, పదవులు, పైసలు, పవర్ ముఖ్యం కాదు అని చాటిచెప్పిన మహానేత ఏచూరి అని కొనియాడారు. విశిష్ట వ్యక్తిత్వం గల ఆయనకు కాంగ్రెస్ పార్టీ ఘన నివాళులర్పిస్తుందన్నారు.

## పేరుకే రాయలసీమ బిడ్డ : నిమ్మల



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తాను రాయలసీమ బిడ్డ అని చెప్పుకునే జగన్ మోహన్ రెడ్డికి నైతిక విలువ లేదని, రాయలసీమ ప్రాజెక్టులపై ఎంత నిర్లక్ష్యం చేశారో .. గత ప్రభుత్వంలో బహిర్గతమైందని, అందుకే హంద్రీ నీవా నుంచి దాదావుగా 40 నుంచి 60 టీ.ఎం.సీల నీరు వాడుకునే సామర్థ్యం ఉన్నప్పటికీ, గత వైసీపీ ప్రభుత్వ దౌర్భాగ్యంతో 25 నుంచి ,30 టీఎంసీ నీటినే వినియోగించే పరిస్థితి దావురించిందని జలవనుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దుయ్యబట్టారు.మల్యాల హంద్రీ నీవా సుజల స్రవంతి ఎత్తిపోతల పథకాన్ని ఆదివారం మంత్రి నిమ్మల రామనాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాయలసీమలోని మల్యాల హంద్రీ నీవా, పోతిరెడ్డిపాడు, తెలుగు గంగ , గాలేరు నగరి తదితర ప్రాజెక్టుల కోసం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు నుంచి నేడు చంద్రబాబు వరకు కృతనిశ్చయంతో తెలుగుదేశం పార్టీ పని చేస్తోందన్నారు. మల్యాల హంద్రీ నీవా నుంచి దాదావుగా 700 కిలోమీటర్ల కాలువను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. కర్నూలు, అనంతవురం, సత్యసాయి, చిత్తూరు జిల్లాల్లో ప్రాజెక్టులను పరిశీలిస్తామన్నారు.

## ఉప ముఖ్యమంత్రితో సమావేశమైన టి.టి.డి. ఈవో



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ గారితో తిరుమల తిరుపతి దేవస్థానం (టి.టి.డి.) కార్యనిర్వహణాధికారి శ్రీ జె.శ్యామల రావు ఆదివారం మధ్యాహ్నం సమావేశమయ్యారు. తిరుమల శ్రీవారి ప్రసాదాలు అందించారు. పవిత్ర ప్రసాదం లడ్డూ తయారీలో వినియోగించిన నెయ్యి కల్తీతో కూడినదనీ, అందులో జంతు అవశేషాలు ఉన్నాయనే అంశంపై ఈవో పలు వివరాలను ఉప ముఖ్యమంత్రి గారికి తెలిపారు. గత పాలక మండలి హయాంలో నెయ్యి సరఫరాదారును ఎంపిక చేసిన ప్రక్రియను, ల్యాబ్ పరీక్షల్లో వెల్లడైన ఫలితాలను తెలిపారు. ప్రస్తుతం లడ్డూ ప్రసాదం, శ్రీవారి ప్రసాదాల తయారీలో నిబంధనలను, శాస్త్రోక్తమైన నియమాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని ఈవో తెలియచేశారు. టీటీడీ సంప్రోక్షణ కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ గారు పలు సూచనలు చేశారు. ధార్మిక అంశాలలో రాజీ వద్దని స్పష్టం చేశారు. భక్తుల మనో భావాలకు విఘాతం కలగకుండా చూడాలని సూచించారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
# అక్షరం
4
సోమవారం 23 సెప్టెంబర్ 2024
features@suryaa.com

## నేను మరువలేదు



ఆ వర్ష ఋతువు చిలికించే వానజల్లులు
పూలతోటలు వెదజల్లుతున్న సుగంధాలు
ఒకసారి మనసు క్రొత్త పెళ్లికూతురులా
మారిపోతోంది
ఒకసారి మనసు క్రొత్త పెళ్లికొడులా సందడి
చేస్తోంది
ఒకసారి ఆకాశంలా మారి దూదిపింజెలా
తేలిపోతోంది
ఒకసారి పవనంలా మారి చక్కర్లు కొడుతోంది
నేను మనసును మందిరంలా మారుస్తాను
నీవు పూజగా మారిపో
మందిరానికి పూజకు ఉన్న అనుబంధం
నేను ఎపుడు మరువలేదు
ఈ సంభాషణలు ఎపుడు ఆగిపోకూడదు
ఈ రాత్రులు ఎపుడు కరిగిపోకూడదు
ఒక జీవితకాలపు జ్ఞాపకాలు పోగుచేసుకుందాం
జీవితపు చివరి మజిలీలో గుర్తుచేసుకుందాం
నీవు పున్నమి చంద్రునిలాగ మారిపో
నేను వెన్నెల రేయిలా మారిపోతాను
చంద్రునికి రాతిరికి ఉన్న అనుబంధం
నేను ఎపుడు మరువలేదు

ఆ సాంప్రదాయాలు
ఆ బంధాలు
ఆ అనుబంధాలు
ఆ అనురాగాలు
ఆ ఆప్యాయతలు
నేను ఎపుడు మరువలేదు
కాలం అనే ప్రవాహంలో
వయసు వేగంగా చేజారిపోతోంది
రెండు క్షణాలు జీవిద్దాం
అవే మనకు చివరకు మిగిలేది
నేను శ్వాసగా మారిపోతాను
నీవు జీవితంగా మారిపో
జీవితానికి శ్వాసకు ఉన్న అనుబంధం
నేను ఎపుడు మరువలేదు

**అరుణ డేనియల్**
**9000606889**

## ఒదులుకోకు



నీకోసం ఎదురుచూసే
హృదయాని
ఒదులుకోకు
నీబాధను భరించే
స్నేహాన్ని ఒదులుకోకు
నీవు నమ్మిన
నమ్మకానికి ఎప్పటికీ
దూరం కాకు
నీధైర్యం
నీకు దారి దీపం
కావాలి

నీకు సాయం చేసిన
వ్యక్తులను సంస్థలను
మరిచిపోకుజి
నీ ఉన్నతికై త్యాగాలు చేసిన
తల్లి తండ్రులను
మరువకు

కుటుంబ పెద్దల
సలహాలు పాటించు
నీకు విద్యాబుద్ధులు
చెప్పి నీలో ప్రతిభను
గుర్తించి నిన్ను తీర్చి
దిద్దిన గురువులను
మరువకు
నీ చిన్న నాటి
స్నేహితులను
ఒదులుకోకు
నిన్ను తక్కువ
చేసి మాట్లాడినపుడు
మౌనంగా ఉండటం
నేర్చుకో

తిట్టినపుడు కోపాన్ని
ప్రదర్శించకు
పొగిడినప్పుడు
గర్వపడకు

సహనం నీస్థాయిని
పెంచుతుంది
జీవితంలో వాస్తవం
ఉండాలి
వాస్తవాన్ని
అంగీకరించలేని
అహం ఒక నయం
కాని రోగం.
ఊహలు ఆశలు
కలలు కనటానికి
ఇంపుగా ఉంటాయి
సాధించాలంటే సాధనచేయాలి

తోటి వారిని ప్రేమించడం
వారికి సాయపడటం
నిన్ను ఉత్తమ స్థితికి
చేర్చుతాయి ఉన్నతునిగా
నిలుపుతాయి
మంచి మిత్రున్ని
వదులు కోకు
దారం తెగి హారంలోని
ముత్యం పడిపోతే
వదిలివేయం కదా
తిరిగి కూర్చుదాం
మంచి మిత్రుడు
ముత్యం కన్న ఎక్కువ
సెల్ ఫోన్ ఛార్జింగ్
అయిపోతే
దాన్ని పడేయలేం
తిరిగి ఛార్జింగ్
పెట్టుకొనిజిల
వాడుతాం
మనుష్యులకు
ఇదే వర్తిస్తుంది
బాధలోనే

ఒత్తిడితోనే
ఉంటే మీరు

ఇంకా దేనికి
పనికి రారని
అనుకోకండి
కాస్త విశ్రాంతి
తీసుకొని
మనసు కుదుట
పడ్డాక నూతన
ఉతేజంతో మళ్ళీ
పోరాటం
ప్రారంభించండి
ఓపిక పట్టే వారు

ఎప్పుడూ
ఓడిపోరు
గెలుపు అనేది
నీడ లాంటిది
దాన్ని పట్టుకోవాలని
చూడకు
నీదారిలోజి
నీవు సాగిపో
దానంతట అదే
నీ వెంట వస్తుంది

నీ అడుగులు
వెలుగు వైపు
పడితేనే నీడ
వుంటుంది
నీ పట్టుదల ప్రతిభ
నిన్ను ప్రగతి వైపు
నడిపిస్తాయిజి

పాజిటివ్ దృక్పథాన్ని
పెంచుకో
ప్రగతి శీల సమాజాన్ని
నిర్మించు

**నేదునూరి కనకయ్య**
**9440245771**

# పరీక్షిత్తు జననం, ధృతరాష్ట్రుడి దేహత్యాగం


## శ్రీ మహాభాగవత కథ-3



**వనం జ్వాలా నరసింహారావు**

**కం. చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, డమృతఝరి**
**పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

భీష్మాచార్యుల మరణానంతరం, ఆయనకు ధర్మరాజాదులు అంతిమ సంస్కారాలు చేసిన తరువాత, శ్రీకృష్ణుడు హస్తినాపురంలో మరి కొన్ని రోజులున్నాడు. తరువాత ద్వారకానగారానికి ప్రయాణమయ్యాడు. సుభద్ర, ద్రౌపది, కుంతి, ఉత్తర, గాంధారి, ధృతరాష్ట్రుడు, విదురుడు, ధర్మరాజు ఇలా అందరూ శ్రీకృష్ణుడు బయల్దేరి పోతుంటే, ఆయనకు ఘనంగా వీడ్కోలు చెప్పారు. యమునా నదీ తీరంలోని కురుజాంగల, పాంచాల, శూరసేన దేశాలు దాటాడు. బ్రహ్మావర్తాన్ని, కురుక్షేత్రాన్ని, మత్స్య, సారస్వత, మరుధన్వ, సౌవీర, అభీర, సైంధవ దేశాలను దాటి, ద్వారకలో అంతర్భాగమైన ఆవార్త మండలానికి చేరుకొని అక్కడ నుండి ద్వారక నగరాన్ని చూసి, సూర్యాస్తమయం సమయానికి ద్వారక నగారానికి చేరుకున్నాడు శ్రీకృష్ణుడు. ఆయన రాకకు పురజనులంతా అమితంగా ఆనందపడ్డారు. ఇక ముందు ఆయన ఎక్కడికీ వెళ్లకుండా ద్వారకలోనే ఉండాలని ప్రార్థించారు వారంతా. ద్వారక రాజమార్గం ద్వారా ప్రయాణం చేసి, ఆయన, తల్లిదండ్రుల నివాసాలలోనికి వెళ్లి, దేవకికి, ఇతర ఏడుగురు తల్లులకు మొక్కాడు. అనంతరం ఏక కాలంలో పదహారువేల నూట ఎనిమిది మంది భార్యల భవనాలలోకి వెళ్లాడు. వాళ్ళతో సరససల్లాపాలు ఆడాడు. ఇదిలా ఉండగా, అశ్వత్థామ కోపంతో ప్రయోగించిన బ్రహ్మశిరోనామ అస్త్రం బారినుండి ఉత్తర గర్భం శ్రీకృష్ణుడి దయవల్ల బతికింది కదా! గర్భస్థ శిశువును వాసుదేవుడు ఎలా రక్షించాడు? అలా రక్షించబడిన బాలుడు ఈ భూమ్మీద ఎన్ని సంవత్సరాలు జీవించాడు? అతడు ఎలాంటివాడు? ఏమి సాధించాడు? ఆయన తనువును ఎలా చాలించాడు అనే విషయాలను వరుసగా చెప్పడం ప్రారంభించాడు సూతుడు శౌనకాది మహా మునులు వింటుంటే.



అభిమన్యుడి భార్య గర్భంలో ఉన్న శిశువు పదినెలలు నిండేసరికి అశ్వత్థామ ప్రయోగించిన బాణానికి అంతులేని బాధపడుతూ ఆక్రోశించాడు. అలా ఆ బాలుడు చింతిస్తున్న సమయంలో అంగుష్ఠమాత్ర దేహంతో ఒక గద ధరించి విష్ణువు ఆ శిశువు ముందు ఆవిర్భవించాడు. అశ్వత్థామ వేసిన బ్రహ్మాస్త్రం వేడి తగలకుండా, గదను గిరగిరా తిప్పుతూ, శిశువుకు రక్షణ కలిగించి ఆనందాన్ని చేకూర్చాడు. బాణాగ్నిని గదతో ముక్కలు చేశాడు. చేసి, అదృశ్యమయ్యాడు. ఇది జరిగాక ఒక శుభ లగ్నంలో కుమారుడు పుట్టాడు ఉత్తరకు. విష్ణువు రక్షించడం వల్ల పుట్టాడు కనుక విష్ణురాతుడు అనే పేరుతో ప్రసిద్ధికెక్కుతాడని బ్రాహ్మణులు చెప్పారు. ధర్మరాజు అతడి భవిష్యత్ గురించి అడిగిన ప్రశ్నకు జవాబుగా, వారు, అతడు అఖండమైన కీర్తి గడిస్తాడని, విష్ణు భక్తుడు అవుతాడని చెప్పారు. చాలా సంవత్సరాలు జీవించిన తరువాత తక్షకుడు అనే సర్పం విషాగ్ని వలన తనకు మరణం ఉందని తెలుసుకుంటాడని అంటారు. శుకయోగి ద్వారా ఆత్మజ్ఞాన సంపన్నుడై, గంగానదీ తీరంలో శరీరాన్ని విడిచి పెడుతాడు అని జాతక ఫలం చెప్పారు.

తల్లి గర్భంలో ఉన్నప్పుడు చూసిన విభుడు, ఈ విశ్వమంతా ఉన్నాడు కాబట్టి, అతడే నిత్యం పరీక్షించాడు కాబట్టి, అతడిని 'పరీక్షిత్తు' అన్నారు. ఆ బాలుడు క్రమేపీ పెరిగి పెద్దవాడై, అన్నిటా పూర్ణుడయ్యాడు.


తదనంతరం, ధర్మరాజు బంధువులను కౌరవ-పాండవ యుద్ధంలో చంపినందుకు దోష పరిహారంగా అశ్వమేధయాగం చేయాలనుకున్నాడు. యజ్ఞానికి అన్నీ సమకూర్చుకుని శ్రీకృష్ణుడిని ఆహ్వానించాడు. ఆయన్ను ఉద్దేశించి మూడు యజ్ఞాలు చేశాడు. ఆ తరువాత అర్జునుడితో కలసి ద్వారకకు వెళ్ళిపోయాడు కృష్ణుడు. కొంతకాలానికి విదురుడు మైత్రేయ ముని దగ్గర పరమార్థ జ్ఞానానికి సంబంధించిన విషయాలను తెలుసుకుని హస్తినాపురానికి వచ్చాడు. లోకంలోని వార్తలు ఏమిటని ఆయన్ను ధర్మరాజు అడిగాడు. అప్పుడాయన మేలు కలిగించే లోకంలోని సమస్త విషయాలను విశదంగా చెప్పాడు. కీడు వార్తలు ఏవీ చెప్పలేదు.
ధర్మరాజు రాజ్యభారాన్ని వహించి తన తమ్ములు, తానూ, మనుమడిని ముద్దు చేస్తూ, చాల కాలం మహావైభవంగా పాలన చేశాడు.
కొంతకాలానికి, ఒకనాడు, విదురుడు ధృతరాష్ట్రుడికి విరక్తి మార్గాన్ని ఉపదేశించాడు. అప్పుడాయన జ్ఞాన మార్గంలో హిమవత్పర్వతం దిశగా గాంధారి సమేతంగా వెళ్లాడు. విదురుడు కూడా వారితో వెళ్లాడు. ఆ మర్నాడు ఈ విషయం తెలియని ధర్మరాజు వారెక్కడికి పోయారని సంజయుడిని అడిగాడు. అలా ఇద్దరూ ఎటూ పాలుపోక దుఃఖిస్తున్న సమయంలో నారదుడు వచ్చాడు. ఆయన్ను వీరి గురించి అడిగాడు ధర్మరాజు. జవాబుగా నారదుడు:
'కాలాన్ని దాటడం ఎవరికీ శక్యం కాదు. చింత అక్కర లేదు. ధృతరాష్ట్రుడు గాంధారీ, విదురులతో హిమవత్పర్వత దక్షిణ భాగంలో ఉన్న ఒక మునివనానికి వెళ్లారు. అక్కడ సప్త మహర్షులకు సంతోషం కలిగించడానికి ఏడు ప్రవాహాలుగా ప్రవహిస్తున్న ఆకాశగంగ పుణ్య తీర్థంలో విష్ణువు గూర్చి ప్రార్థన చేస్తున్నాడు. నేటికి ఐదవ నాడు శరీర త్యాగం చేయబోతున్నాడు. ఆ తరువాత గాంధారి కూడా అగ్నిలో పడి భస్మమైపోతుంది. అది చూసిన విదురుడు చింతించి, తీర్థయాత్రలకు పోతాడు' అని విదుర, గాంధారీల వృత్తాంతాన్ని ధర్మరాజుకు చెప్పి, నారదుడు స్వర్గానికి వెళ్లిపోయాడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం,**
**రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

# చక్కని కథా సంపుటి 'పిల్లల జాబిలి'

**పుస్తకాలతోటలో -(8)**
**డా: అమ్మిన@7729883223.**


చిత్ర, బాల కథా రచయిత, వడ్డేపల్లి వెంకటేశ్ సవ్యసాచి, చక్కని వంగ్య చిత్రాలతో పాటు ఎంచక్కని కథలు రాయడంలో సిద్ధహస్తుడు, తెలుగు బాలసాహిత్యానికి దీపస్తంబం అయిన పంచతంత్రం ప్రభావంతో కథారచయిత అయిన వెంకటేశ్ తాను చిన్నారుల కోసం వ్రాసిన కథల్లో 33 కథలు ఎంపిక చేసుకుని "పిల్లల జాబిలి" అనే పేరుతో చక్కని కథా సంపుటి ప్రచురించారు.
దీనిలోనే అధిక కథలు జంతువులు పక్షులు, పాత్రలుగా ఉన్నాయి పాత్రలు ఏమైనా అవి చెప్పే నీతులు సందేశాలు అన్ని భావి సమాజ వారసులైన పిల్లల కోసమే..!
హర్షిత్ - హారిణి అనే అన్నా చెల్లెళ్లకు మొక్కల పెంపకం పై గల ఇష్టం గురించి ఎంతో చక్కగా చెప్పారు రచయిత,
ఆ పిల్లలు తమ ఇంట్లోని చెట్లను నరకకుండా ఎలా కాపాడుకున్నారో కథ చదివి తెలుసుకోవాల్సిందే!! ఈ చక్కని యుక్తి కథ "హరితవనం"




మొదలు, కొండయ్య ప్రయాణం వరకు సాగిన ఈచిన్నారుల కథల ప్రయా ణంలో ప్రతికథ ఒక విభిన్న కోణంలో చెప్పబడి ఆసక్తిగా సాగాయి.
అడవిలోని జంతువుల్లో కొన్నిటిని మనం క్రూర మృగాలుగా భావించి అవి మనకు హాని చేస్తాయనే భయంతో వాటిని అంతం చేసే ప్రయత్నాలు చేస్తాం, కానీ అవి వాస్తవానికి మనుషులకు హాని చేయ వు దానికి కారణం ఎవరు? సవివరంగా తెలిపిన మంచి కథ "కొండయ్య ప్రయాణం"
తల్లి మనసు గొప్పతనం చాటి విభిన్నమైన ముగింపుతో కూడిన చక్కని సందేశం పంచిన మంచి కథ "రెక్కల గొడుగు", పిచ్చుకలకు హాని తలపెట్టే జాతికి చెందిన "గద్ద"ను ఒకానొక ప్రత్యేక ఆపద సమయంలో పిచ్చుక పిల్లలను కాపాడి మనోధైర్యం పెంచిన సాహస హృదయజీవిగా రచయిత చిత్రించటం అభినందనీయం. సాధారణ విషయాన్ని అసాధారణంగా చెప్పే ఉత్తమ కథకుని లక్షణాలు ఈ కథల ద్వారా వడ్డేపల్లి వెంకటేశ్ లో అగుపిస్తున్నాయి,
మనోవేదన మనిషిని ఎంతగా కృంగదీస్తుందో చెబుతూ ప్రతి చిన్న కష్టానికి చింతించటం అనవసరం అనే అద్భుతమైన సందేశాన్ని ఆబాలగోపాలానికి పంచింది "రాజు గారి మీసం కథ",
అహంకారం ఏనాటికైనా అనర్థమే అనే మంచి నీతిని పంచిన చక్కని కథ "చెట్టు చెప్పిన పాఠం" పిల్లల కథలు అంటేనే యుక్తి ప్రధాన కథలు, అందుకు సరితూగే కథలు ఈ సంపుటిలో ఎక్కువగానే ఉన్నాయి. అందులో రాజుగారు ఉంగరం, ఏనుగుల శక్తి తేనెటీగల యుక్తి, మొదలైనవి.
ప్రతి సమస్యకు ఒక కారణం ఉంటుంది కారణం తెలుసుకొని పరిష్కరిస్తే సమస్య తీరుతుంది తప్ప అనవసరంగా ఆందోళన చెంది మూడత్వంతో వ్యవహరించటం ఎంత మాత్రం తగదు, అనే మంచి నీతి చెప్పబడ్డ కథ "నది మునిగింది" ఇలా కథా వస్తువుల్లోనే కాక పేర్లలో కూడా వినూత్నం పాటించి ఆసక్తిని పెంచి అందించిన ఈ కథలు అన్నీ అపురూపం, అద్భుతం, అనడంలో అతిశయం ఎంత మాత్రం లేదు.
**పుస్తకంపేరు:-పిల్లల జాబిల్లి (చిన్నారుల కథలు), రచన: వడ్డేపల్లి వెంకటేశ్ ,పేజీలు: 80, వెల:150 రూ/- ప్రతులకు: రచయిత సెల్:- 99895 96554.**

# మహా ప్రస్థానం @75

**"నేనొక దుర్గం!నాదొక స్వర్గం!**
**అనర్గళం, అనితరసాధ్యం నా మార్గంబీ"**
"1930 దాకా తెలుగు సాహిత్యం నన్ను నడిపిం చింది.ఆ తర్వాత నుంచీ దాన్ని నేను నడిపిస్తు న్నాను. తెలుగు సాహిత్యానికి సంబంధించినంత వరకు ఈ శతాబ్దం నాది"అంటూ తన అక్షర ప్రభావ ప్రస్థానపు ఆత్మవిశ్వాసాన్ని ప్రకటించారు శ్రీ శ్రీ.ప్రపంచం ఆర్థికమాంద్యంతో తల్లడిల్లి ఆకలితో అలుమటిస్తున్న 1930-1940 మధ్య కాలంలో సామాన్యుల వ్యథలను నవీనత్వంతో వ్యక్త పరుస్తూ, సామాజిక వాస్తవికతకు దర్పణం పట్టేలా రాసిన శ్రీ శ్రీ మహాప్రస్థానం గేయాలు 1950 లో పుస్తకరూపంలో ధరించింది.ఆ పుస్తక ప్రభ, అందులోని కవిత్వపు శోభ 75 వసంతాలైన ఇంకా నేటి ఆధునిక ప్రపంచానికి రిలవెంట్ గానే వుంది.నేటికీ శ్రీ శ్రీ పేరు మీద ఎన్నో సామాజిక, సాహిత్య స్వచ్ఛంద సంస్థలు నవసమాజ నిర్మాణం కోసం అంతర్జాతీయ స్థాయిలో పనిచేస్తూనే వుండటమే అందుకు తార్కాణం.మహాప్రస్థానం లోని గేయాలు నేటి కృత్రిమ మేధతో కూడిన ఇంగ్లీష్ మీడియం బోధన యుగంలో కూడా నేటి యువతరం నాలుకలపై అద్భుతంగా పలుకు తున్నాయి. కవిత్వం రాస్తున్న ప్రారంభ దశలో ఏ కవినైనా..నువ్వేమన్నా శ్రీ శ్రీ అనుకుంటున్నావా అని ఎవరైనా అంటే ముసి ముసి నవ్వులు చిందిస్తూ పొంగిపోని వారు ఎవరుంటారు చెప్పండి ఇప్పటికీ..!... ఎప్పటికీ..! అలాంటి మహా ప్రవాహం కోసం పదండి ముందుకు మహాప్రస్థానం గేయాలను ఓసారి స్మరించుకుందాం..!
**"కళ్ళంటూ ఉంటే చూసి,/వాక్కుంటే వ్రాసీ!**





**ప్రపంచమొక పద్మవ్యూహం!/ కవిత్వమొక తీరని దాహం!"**
ప్రపంచ వ్యాప్తంగా వచన కవిత్వం ఎలా రాయా లనే దానికి విభిన్న అభిప్రాయాలు వున్నా ...ఇలానే రాయాలనే నిబంధన ఏమీలేదు.గురజాడ అడుగు జాడలతో ఆరంభమైన సామాన్యుని భాషలోనే కవిత్వం శ్రీ శ్రీ తో విశ్వవ్యాప్తమైంది. పాండిత్యంతో సంబంధం లేకుండా సామాజిక సమస్యలపై స్పందించే ప్రతి సగటు మనిషికి కవిత్వం రాసే ప్రేరణ లభించింది.
**"ఇక్కడ నిలబడి నిన్ను / ఇవాళ ఆవాహనం చేస్తున్నాను!/ అందుకో ఈ చాచిన హస్తం!/ఆవేశించు నాలో!/ ఇలా చూడు నీకోసం ఇదే నా మహాప్రస్థానం!"**అంటూ శ్రీశ్రీ తన మిత్రుడు కొంపెల్ల జనార్ధన్ రావుపై రాసిన" తల వంచుకు వెళిపోయావా, నేస్తం!"అంకితం గేయం తో మనల్ని అడుగులు వేయిస్తుంది..మహా ప్రస్థానం!
నేటి స్వతంత్ర్య భారతావనిలో కూడా స్వతంత్ర్యం రాకముందే రాసిన మహాప్రస్థానం గేయాలు సమాజంలో సజీవమై ఇంకా అక్కడక్కడా అప్పుడప్పుడు కనిపిస్తూనే వున్నాయి.కన్నీటి సాక్షిగా కదిలిస్తూనే వున్నాయి.పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, వివక్షత, దౌర్జన్యం, అసమానతలు వంటి ప్రాపంచిక సమస్యలు మనకు నాగరిక ప్రజాస్వామ్య లౌకిక సమాజంలో కూడా తారస పడుతూనే వున్నాయి.
**'ఒక వ్యక్తిని మరొక్క వ్యక్తీ,/ఒక జాతిని వేరొక జాతీ, పీడించే సాంఘిక ధర్మం / ఇంకానా? ఇకపై సాగదు '/ "కూటి కోసం, కూలీ కోసం / పట్టణంలో బ్రతుకుదామని / తల్లిమాటలు చెవిని పెట్టక / బయలుదేరిన బాటసారికి,....../ ఎంత కష్టం..!"**
**" ఆ అవ్వే మరణిస్తే ఆ పాపం ఎవ్వరి"దని వెర్రి గాలి ప్రశ్నిస్తూ వెళ్ళిపోయింది!**
**'అంతేలే,పేదల గుండెలు!/ అశ్రువులే నిండిన కుండలు!/ శ్మశానమున శశికాంతులలో/ చలి బారిన వెలి రాబండలు!'/ విశ్వాంతరాళంలో మన స్థాయి ఎంత?** అంటూ అంతరిక్ష సరిహద్దులను దాటి ఆలోచిస్తున్న నేటి ఆధునిక మానవుని గురించి...
**"ఆలోచనలు పోయేవాడా!/ అనునిత్యం అన్వేషించే వాడా!/ చెట్టూ,చెరువూ, గట్టూ,పుట్టా/ ఆకసంలో, సముద్రంలో / అన్వేషించే వాడా!** అని ఆనాడే మన భవిష్యత్తును రాసారు.
**"పొలాల నన్నీ,హలాల దున్నీ,/ ఇలా తలంలో హేమం పిండగ -/ జగానికంతా సౌఖ్యం నిండగ - / నాలో కదలే నవ్య కవిత్వం / కార్మికలోకపు కల్యా ణానికి,/ శ్రామికలోకపు సౌభాగ్యానికి / సమర్పణంగా,సమర్చనంగా -**"అంటూ సాగిన శ్రీ శ్రీ ప్రతిజ్ఞ నేటి శ్రామిక, కార్మిక,కర్షక లోకానికి నిలువెత్తు నిదర్శనం.
**"మాకు గోడలు లేవు/ గోడలను పగులగొట్టడమే మా పని./ అలజడి మా జీవితం / ఆందోళన మా ఊపిరి./ తిరుగుబాటు మా వేదాంతం."**అంటూ తన ధిక్కార స్వరాన్ని శాస్త్రీయ సాహిత్య ప్రపంచం వైపు విప్లవ కాంతులతో మళ్ళించాడు.
గెలుపోటములను పట్టించుకోకుండా ప్రయత్నాలు ఆపకుండా జీవన గమనం వుండాలని సమాజం ఎప్పుడూ సాపేక్షమే అని **"నిప్పులు చిమ్ముకుంటూ నింగికి నే నెగిరిపోతే/ నిబిడాశ్చర్యంతో వీరు/ నెత్తురు క్రక్కుకుంటూ / నేలకు నే రాలిపోతే,/ నిర్దాక్షిణ్యంగా వీరె.."**అంటూ వివరించారు.
**"నే నేదో విరచిస్తానని,/ నా రచనలలో లోకం ప్రతిఫలించి/ నా తపస్సు ఫలించి,/ నా గీతం గుండెలలో ఘూర్ణిల్లగ/ నా జాతి జనులు పాడుకునే మంత్రంగా మ్రోగించాలని,..."**నేటికీ ప్రపంచ భాషలలో ఎక్కడా కూడా 'కవితా!ఓ కవితా!' వంటి అద్భుతమైన కవిత్వం రాలేదని మహాకవులు సైతం శ్రీ శ్రీ ని అభినందించారు. బహుశా నోబెల్ బహుమతి స్థాయి సాహిత్యం ఇది.
**"మెరుపు మెరిస్తే,/ వాన కురిస్తే,/ ఆకసమున హరివిల్లు విరిస్తే/ అవి మీకె అని ఆనందించే కూనల్లారా!"** అంటూ రాసిన శైశవ గీతి పిల్లలకు ఇవ్వాల్సిన స్వేచ్ఛ ప్రపంచపు విలువను తెలియ జేస్తుంది.ఒత్తిడి లేని విద్యను పిల్లలకు సూచిస్తుంది. ఇక చివరగా **ఈ లోకం మీదేనండి!ఈ రాజ్యం మీరే లండి!** అంటూ జగన్నాథుని రథచక్రాలు మనల్ని ముందుకు తీసుకెళ్తాయి.ప్రఖ్యాత సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ కు జాతీయ పురస్కారం అందించిన ఠాగూర్ సినిమాలోని పాట పల్లవిలో కూడా **"నేను సైతం ప్రపంచాగ్నికి సమిధ నొక్కటి ఆహుతిచ్చాను!"**అంటూ శ్రీ శ్రీ మహా ప్రస్థానం మనకు కనిపిస్తుంది.భీమ్లా నాయక్ సినిమా షూటింగ్ సందర్భంలో నేటి ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రముఖ సినీ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ లు శ్రీ శ్రీ చేతి రాతతో కూడిన మహాప్రస్థానం సంచికను ఆవిష్కరించారు.మహాప్రస్థానం లాంటి కొన్ని పుస్తకాలు కొన్ని శతాబ్దాల పాటు కాలాన్ని నడిపిస్తూ భవిష్యత్తు తరాలకు మార్గదర్శనం చేస్తుంటాయి. మానవత్వపు రహదారిపై మనల్ని నడిపిస్తుంటాయి. ఏదేమైనా ఈ శతాబ్దపు సాహితీ ప్రయాణం లో శ్రీ శ్రీ మహాప్రస్థానం ఓ ధృవతార అనడంలో అతిశయోక్తి ఏమీలేదు."శ్రీ శ్రీ పుస్తకం కొని తీరికగా చదవండి,పద్యం పదిసార్లు చదవండి.ఏమి అర్థం కాలేదా-ఏ యువకుడికో,భిక్షుకుడిగో, death-bed presentగా పంపండి. పారెయ్య కండి. అంతకన్నా దాచుకోకండి. తెలుగు కవి త్వాన్ని ఖండించి, దీవించి,ఊగించి,శాసించి, రక్షించే అపూర్వ శక్తి మీ చేతులో పుస్తకం,pass it on అంటూ చెలం దాదాపు 85 సంవత్సరాల క్రిందటే చెప్పారు..!

**ఫిజిక్స్ అరుణ్ కుమార్**
**9394749536**

# వ్యంగ్య రచనలలో గొప్ప కళాఖండం - గలివర్.. సాహస సాగర ప్రయాణాలు

**స్వేచ్ఛానువాదం: కాళ్ళకూరి శేషమ్మ**

ఆంగ్ల భాషలో వ్యంగ్య ధోరణిలో రచనలు చేసిన కొద్దిమంది రచయితలలో "జొనాథన్ స్విఫ్ట్" ప్రసిద్ధిగాంచిన మహనీయుడు. వీరి రచన "గలివర్ ట్రావెల్స్". ప్రపంచంలో ఇప్పటివరకు ప్రచురించిన నవలల్లో మొదటి వంద ఉత్తమ నవలల్లో ఒకటిగా ప్రశంసించబడినది. ఈ నవలను తెలుగు పాఠకులకు అందించడానికి విశేషమైన కృషి చేసిన రచయిత్రి శ్రీమతి 'కాళ్లకూరి శేషమ్మ' గారు. వీరు షేక్స్పియర్ యొక్క ప్రసిద్ధ నాటకాలలో కొన్నింటిని అనువదించి ఒక సంపుటిగా ఇంతకుముందు వెలువరించారు. ఆ పుస్తకం బహుళ పాఠకాదరణకు లోనయ్యింది.
వ్యంగ్యం ప్రధాన ఆకర్షణగా నిలిచిన 'గలివర్ ట్రావెల్స్' 300 ఏళ్ల క్రితమే రాసినా, ప్రస్తుత కాలంలోని పరిస్థితులు, మానవ స్వభావం, సామాజిక పరిణామాలను ఆ రోజుల్లో నే ఊహించటం పాఠకులను అబ్బురపరుస్తుంది. శ్రీమతి కాళ్ళకూరి శేషమ్మ గారి స్వేచ్ఛానువాదం వయసుతో సంబంధం లేకుండా, ప్రతి ఒక్కరికీ సులభంగా అర్థమయ్యే రీతిలో, చదివించుకుపోగలుగుతుంది. ఈ నవల లో గలివర్ అనే వైద్యుడు ఓడ మీద సముద్రమార్గాన చేసిన సాహస కృత్యాల గురించి రచించబడింది. ఈ పుస్తకంలో నాలుగు భాగాలు ఉన్నాయి. వాటిలో మొదటిది గలివర్ ది లిల్లీపుట్ (మరుగుజ్జు). ఇందులో ప్రస్తావించిన అంశాలు కేవలం




ఆరంగుళాలు గల లిల్లీపుట్లు గణిత శాస్త్ర కోవిదులు, తెలివైన వారు, పొదుపరులు, ఆర్థిక శాస్త్ర నిపుణులు. వారి బాల్యం తల్లిదండ్రుల మధ్య కాక పాఠశాలల్లో గడపటం ప్రస్తుత కార్పోరేట్ స్కూల్స్, హాస్టల్స్ లను గుర్తు చేస్తున్నది. వీరి రాజ్యంలో రాజకీయ వర్గాల మధ్య విభేదాలను వ్యంగ్యంగా పరోక్షంగా ప్రస్తావించాడు. ఈ రాజ్యంలో కృతజ్ఞత నేరం. కానీ రాజులకు ఒక నీతి, సామాన్యులకు వేరొక నీతి ఈ విషయాన్ని జొనాథన్ సున్నితంగా చెప్పాడు. రెండవది గలివర్ ది జెయింట్ (మహాకాయుడు). ఇందులో ప్రస్తావించిన అంశాలు చూసినట్లయితే బాబ్డింగ్ నాగ్ లో మనుషులు భారీ కాయులు. బాబ్డింగ్ నాగ్ ను పరోక్షంగా అమెరికాగా భావించి, పర్యటనలో ఎక్కువ అంశాలు కథనంలో నడిపించాడు. ప్రజల వినోదం కోసం ప్రదర్శనలు కూడా చేయాల్సి రావడం , మనిషిలో పెరుగుతున్న వాణిజ్య ధోరణి, శాసనసభలోని సభ్యుల ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభ పెట్టడం ఆనాడే తన రచనల్లో చూపించాడు. ఈ రెండు భాగాలు విశ్వవ్యాప్తంగా పిల్లల సాహిత్యంగా ప్రజాధరణ పొందాయి.
మూడవ భాగంలో విజ్ఞాన శాస్త్రము మానవాళికి మంచి కన్నా, తెచ్చిన చేటు గురించి విమర్శించాడు. పరిశోధనలు వెర్రి తలలు వేయడం, విద్య నేర్పే ఆచార్యుల విన్యాసాలు ఆశ్చర్యపరుస్తాయి. నాలుగవ భాగంలో వివాహం, కుటుంబ వ్యవస్థ, జనాభా నియంత్రణ, మరణాన్ని జీవన క్రమంలో తుది దశగా స్వీకరించి, సంతాపం వదిలిపెట్టి, అంత్యక్రియలు జరుపుట. అలాగే అధికార దాహం మానవాళికి ప్రమాదకరం. హింస వలన హింసే పెరుగుతుందని ఎంతో ముందు చూపుతో జొనాథన్ హెచ్చరించాడు. స్వార్థంతో రాను రాను మనిషి ఔన్నత్యాన్ని తగ్గించుకుంటున్నాడన్న సందేహము కలుగక మానదు. గలివర్ ట్రావెల్స్ లోని మూడు, నాలుగు భాగాలు పాఠకులు మళ్లీమళ్లీ చదివి, ఆలోచించి మంచి పౌరులుగా మారాలని జొనాథన్ ఆకాంక్ష. "సంఘం బాగుపడాలనే కాంక్షకు తగిన జవాబులు ఈ పుస్తకంలో దొరకడం ఆనందదాయకం. ఈ కోణంలో ఈ పుస్తకానికి స్వేచ్ఛానువాదం అందించానంటారు" రచయిత్రి శేషమ్మ గారు. ఇతర భాషలలోని క్లాసిక్స్ ను తెలుగు పాఠకులకు అందించడం కష్టమైన పని మరియు అభినందించదగినది. అద్భుతమైన కాల్పనిక కథ గలివర్ ట్రావెల్స్ అందరూ చదవదగినది.
పుస్తకం వెల: 150/-, కాపీలు దొరుకు చోటు:స్మృతి పబ్లికేషన్స్, 1-9-23, శ్రీరామ్ నగర్ కాకినాడ, : 9885401882.

**లేదాళ్ళ జయ, 8790182908,**

# 29న లోపలి వాన
## కవితా సంపుటి ఆవిష్కరణ

యువకవి కుడికాల వంశీధర్ రచించిన "లోపలి వాన" కవితా సంపుటి ఆవిష్కరణ సభ 29 సెప్టెంబర్ 2024 ఆదివారం ఉదయం 10 గంటలకు రవీంద్రభారతి సమావేశ మందిరం (మొదటి అంతస్తు), హైదరాబాద్‌లో జరుగుతుంది. ముఖ్య అతిథి డా. ఎన్. గోపి ఆవిష్కరిస్తారు. ఆచార్య సూర్యా ధనుంజయ్ అధ్యక్షత వహిస్తారు. ద
డా. ఎస్. రఘు విశిష్ట అతిథిగా పాల్గొంటారు. డా. గిన్నారపు ఆది నారాయణ గ్రంథ సమాలోచన చేస్తారు. కిన్నెర ఆర్ట్ థియేటర్స్ అధినేత మద్దాళి రఘురాం ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతుంది.
అందరూ ఆహ్వానితులే అని మద్దాళి రఘురాం - కుడికాల వంశీధర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# ఏపీలో ఆపరేషన్ ఘీ స్టార్ట్.. అన్ని ఆలయాల్లో తనిఖీలు

## తిరుపతి ప్రసాదం కల్తీ వివాదాన్ని ఏపీ సర్కార్ సీరియస్

అమరావతి : తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదం కల్తీ వివాదాన్ని ఏపీ సర్కార్ చాలా సీరియస్‌గా తీసుకుంది. టీటీడీ ప్రసాదం తయారీకి వినియోగిస్తున్న నెయ్యిలో జంతువుల కొవ్వు, చేప నూనె కలిసినట్లు వచ్చి రిపోర్ట్‌పై ఇప్పటికే కూటమి ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశాలిచ్చింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోని ఇతర ఆలయాల ప్రసాద నాణ్యతపై కూడా ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. అందుకోసం 'ఆపరేషన్ ఘీ'కి శ్రీకరం చుట్టింది. రాష్ట్రంలోని అన్ని ప్రముఖ ఆలయాల్లో ప్రసాదాల నాణ్యతమై చర్యలు చేపడుతోంది. సదరు నియోజకవర్గం ఎమ్మెల్యే, అధికారుల సమక్షంలో తనిఖీలు చేపట్టారు. వీటిలో భాగంగానే శనివారం.. సింహాచలం ఆలయ ప్రసాదాల్లో వినియోగించే ముడిసరుకుల నాణ్యతను భీమిలి ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు తనిఖీ చేశారు. సింహాచలం ఆలయ ప్రసాదం తయారీకి వినియోగిస్తున్న నెయ్యి రుచిపై ఆయన పెదవి విరిచారు. ప్రసాదం నాణ్యతపై కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం, అన్నవరం అప్పన్న ఆలయాల్లో కూడా తనిఖీలు చేపట్టారు.

**నిబంధనలు అమలవుతున్నాయా?**

ఆయా ఆలయాల్లో ప్రసాదాలను అన్ని ప్రమాణాల మేరకే తయారు అవుతున్నాయా? ప్రసాదాలను ఆవునెయ్యితోనే సిద్ధం చేస్తున్నారా? ఆవు నెయ్యి నాణ్యమైనదేనా? అందులో ఏమైనా కల్తీ ఉందా? నాణ్యత ప్రమాణాలను ఎంతమేర పాటిస్తున్నారు? అన్న అంశాలపై తనిఖీ అధికారులు, నేతలు దృష్టిసారిస్తున్నారు.

అంతేకాకుండా ప్రసాదాల నాణ్యతపై భక్తులను అభిప్రాయాలను కూడా సేకరిస్తున్నారు. ప్రసాదం సహా ముడిసరుకుల శాంపిళ్లను కూడా పరీక్షల కోసం సేకరిస్తున్నారు. ఆదివారం రోజు ఎమ్మెల్యే సత్యప్రభ.. అన్నవరం అప్పన్నను దర్శించుకున్నారు. ఆలయంలో అందిస్తున్న ప్రసాదాన్ని పరిశీలించారు. ప్రసాదం ముడిసరుకులర నిల్వ, టెండర్లకు సంబంధించిన ఫైళ్లను తనిఖీ చేశారు.

**పురుగులు పట్టిన రవ్వ :**

అన్నవరం ఆలయ ప్రసాదం నాసిరకంగా ఉందని, రుచీపచీ లేకుండా పోయిందంటూ భక్తులు ఫిర్యాదు చేయడంతోనే ఈ తనిఖీలు చేపట్టామని ఆమె తెలిపారు. ప్రసాదం నాణ్యత విషయంలో రాజీ పడమని, తప్పకుండా దీనిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

### వెంకటేశ్వరస్వామి వాళ్ల అకౌంట్స్

# సెటిల్ చేస్తాడు

- లడ్డూ వివాదంపై చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు
- గత ఐదేళ్లలో అన్ని వ్యవస్థల్ని నాశనం చేశారు
- స్వామి పవిత్రతను దెబ్బతీసి తీవ్ర అపచారం చేసారు
- భక్తుల మనోభావాలను దెబ్బతీశారు
- విపక్ష నేత ప్రధానికి రాసిన లేఖపై ఘాటుగా స్పందించిన ఏపీ సీఎం చంద్రబాబు




అమరావతి: తిరుమల శ్రీవారి ప్రసాదాలలో కల్తీ చేసి ఘోరమైన అపచారం చేశారని గత వైసీపీ పాలకులపై ఏపీ సీఎం చంద్రబాబు ఇటీవల సంచలన ఆరోపణలు చేశారు. టీటీడీ అధికారులు గుజరాత్ కు పంపిన నెయ్యి శాంపిల్స్ పరీక్షించగా ఆవు కాకుంగా ఇతర జంతువుల కొవ్వు కలిసినట్లు రిపోర్టులో బహిర్గతమైంది. కూటమి ప్రభుత్వం తమపై దుష్ప్రచారం చేస్తోందని మాజీ సీఎం జగన్ సైతం ఘాటుగానే స్పందించారు. ప్రధాని మోదీ స్పందించి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి తిరుమలపై జరుగుతున్న దుష్ప్రచారంపై చర్యలు తీసుకోవాలని వైఎస్ జగన్ రాసిన లేఖలో కోరారు. ఏపీ సీఎం చంద్రబాబు తిరుపతి వివాదంపై మరోసారి స్పందించారు. ఆదివారం రాత్రి ఉండవల్లిలోని ఆయన నివాసంలో చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించడానికి వెళ్తుండగా అప్పుడే నామీద దాడి జరిగింది. అదొక మిరాకిల్. 24 క్లైమోర్ మైన్స్ తో దాడి జరిగితే సాక్షాత్తూ భగవంతుడే నన్ను కాపాడాడు. లేకపోతే బతికే అవకాశమే లేదు. దాన్ని నేను పునర్జన్మగా భావిస్తాను. అందుకే ఏ పనిచేసినా రెండు నిమిషాలు వెంకటేశ్వరస్వామిని తలుచుకుంటాను. స్వామి వారితో ఇలాంటి అనుబంధం, భక్తి ఉన్న సమయంలో అపచారం జరిగింది.

వెంకటేశ్వరస్వామి అకౌంట్స్ సెటిల్ చేస్తాడు. వైఎస్సార్ హయాంలో 7 కొండలను 5 కొండలు అనడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాను. ఆ తరువాత నేను పాదయాత్ర చేశాను. వెంకటేశ్వరస్వామి అంటే ఓ అద్భుతం. తిరుమల వెళ్లి కొండెక్కితే ఓ గమ్మత్తు. మైమరచిపోతాం. తెల్లవారుజామున 3 గంటలకు సుప్రభాత సేవకు వెళ్తే వైకుంఠం ఇంత ప్రశాంతంగా ఉంటుందా అనిపిస్తుంది. అలాంటి స్ఫూర్తిని ఇచ్చే పవిత్రమైన ప్రదేశం, క్షేత్రం తిరుమల. అలాంటి పవిత్రమైన క్షేత్రం తిరుమలలో గత ఐదేళ్లు రాజకీయాలకు పునరావాసం. భక్తుల మనోభావాలకు విలువ లేదు. ప్రసాదంలో, నాణ్యతలో ఎక్కడికక్కడా అపవిత్రం చేశారు. భక్తులు ఎన్నోసార్లు ఆందోళన చేశారు. ముఖ్యమంత్రిగా కాదు, ఓ భక్తుడిగా చెబుతున్నాను. వెంకటేశ్వరస్వామి లడ్డూకు ప్రత్యేకత ఉంది. 300 ఏళ్ల నుంచి భక్తులు పవిత్రంగా స్వీకరిస్తున్నారు. నాణ్యతలేని సరుకులు ఎక్కడా వాడరు. ఇచ్చేవారు సైతం దేవుడికి అని పవిత్రమైన భక్తి భావనతో సరుకులు ఇస్తారు. మంచి వాసనతో లడ్డూనే కాదు జిలేబి, వడ, పొంగలి.. ఇలా దేనికదే ప్రత్యేకత ఉంటుంది. తిరుమల కొండపై భోజనం చేస్తే ఓ మంచి అనుభూతి కలుగుతుంది. ఎలాంటి పదార్థాలు వాడతారు, హెలికాప్టర్ తో సీడ్ బాల్స్ వేపించాను. 9 ఏళ్లు ఎప్పుడు వెళ్లినా సమీక్షలు చేపించి వివరాలు సేకరించాను. రాందేవ్ బాబాతో తిరుపతి ఆయుర్వేదాన్ని లింక్ చేసి మెడిసిన్ ప్లాంటింగ్ చేశాం. వెంకటేశ్వరస్వామి వద్ద ఎటు చూసినా ఆ చెట్లతో పచ్చదనం, ఆధ్యాత్మిక ఉంటుంది. తిరుమల లడ్డూకు చాలా డిమాండ్.

155 గ్రాముల లడ్డూ తయారీకి 40 గ్రాముల ఆవు నెయ్యి, 40 గ్రాముల శనగపిండి, ఇతర పదార్థాలతో చేయగా సువాసన వస్తుంది. జియోగ్రాఫికల్ ఐడెంటిఫికేషన్ గా తిరుమల లడ్డూకు 2009లో పేటెంట్ పొందాం. ఇలాంటి పదార్థాన్ని మరెక్కడా ఉండదు. ఆ పవిత్రతను మనం కాపాడాలి. అలాంటి తిరుమల శ్రీవారి వద్ద ఇష్టానుసారంగా ట్రస్ట్ బోర్డ్ నియామకం గ్యాంబ్లింగ్ గా మారింది. 50 వరకు నామినేషన్లకు వెళ్తే హైకోర్టులో స్టే వచ్చే పరిస్థితి. తిరుమల కొండపై వ్యాపారం చేశారు. స్వామివారి టికెట్లు ఇష్టానుసారంగా అమ్మి సొమ్ముచేసుకున్నారు. గతంలో పవన్ కళ్యాణ్ సైతం పోరాటం చేశారు. మేం వెళితే అలిపిరి వద్దే ఆపితే నిరసన తెలిపామని గుర్తు చేశారు. అన్యమతస్తులకు టీటీడీలో ప్రాధాన్యం ఇచ్చారు. టీటీడీ ఛైర్మన్ లుగా నియమించారు. రాజకీయ పలుకుబడికి టీటీడీలో వినియోగించారు. వైసీపీ అధికారంలోకి రాగానే రివర్స్ టెండరింగ్ పేరుతో కండిషన్ 18 పేరుతో 3 ఏళ్లు అనుభవం ఉండాలన్న దాన్ని 1 ఏడాదికి తగ్గించారు. డైరీ పెట్టిన ఏడాదిలోనే నెయ్యి సరఫరా చేపించారు. 4 లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి చేయాలన్న నిబంధన ఉంటే, ఎవరైనా సరఫరా చేసేలా మార్చేశారు. 8 టన్నుల మార్కెట్ లో ఉత్పత్తి చేయాలన్న నిబంధన ఉంటే దాన్ని తొలగించాలి. 12 టన్నుల ఉత్పత్తిని 8 టన్నులుగా మార్చారు. 3 ఏళ్ల అనుభవం ఉండాలన్న నిబంధనను ఏడాదికి తీసుకొచ్చారు. రూ.250 కోట్ల కనీసం టర్నోవర్ ఉండాలన్న రూల్ ను రూ.150 కోట్లకు తగ్గించారని' సీఎం చంద్రబాబు వివరించారు. తిరమలలో కల్తీ నెయ్యితో ప్రసాదాల తయారీతో స్వామివారి పవిత్రతను దెబ్బతీయడాన్ని సీఎం చంద్రబాబు సీరియస్ గా తీసుకున్నారు. తిరుమల వివాదంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టేందుకు సిట్ ఏర్పాటు చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబు ప్రకటించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో తిరుమలలో ఇంకా ఏం తప్పిదాలు జరిగాయో ఐజీ స్థాయి అధికారితో దర్యాప్తు చేపిస్తామని చెప్పారు. సిట్ నివేదిక ఆధారంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వెంకటేశ్వరస్వామి పవిత్ర క్షేత్రం తిరుమలకు పూర్వవైభవం తీసుకొస్తామన్నారు. ఎన్‌డీడీబీ రిపోర్ట్ ద్వారా ప్రజల మనోభావాలు దెబ్బతింటే, ఎదురుదాడితో తప్పుని కప్పిపుచ్చుకోవాలని చూడటం క్షమించరాని నేరమని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. నివేదిక వాస్తవాలు తాను కప్పిపుచ్చి తారుమారు చేసి బయట పెట్టాలని జగన్ కోరుకుంటున్నాడా అని నిలదీశారు. ఎదురుదాడితో ప్రజలు చేసిన అపచారం మర్చిపోతారనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఆ నివేదిక బయట పెట్టకపోతే ప్రజలకు వాస్తవాలు ఎలా తెలుస్తాయన్నారు. ఎక్కువ రోజులు నిల్వ ఉండాల్సిన లడ్డూ త్వరగా పాడవటం, రంగు మారటం వంటి పరిణామాలు చూశామని చెప్పారు. లడ్డూ రుచి చూసిన వారెవ్వరైనా నాణ్యత లేదని ఇట్టే చెప్పేవారన్నారు. తిరుమల ప్రక్షాళనకు దేవుడు తనకొక అవకాశం ఇచ్చారని, శ్యామలరావుకి చెప్పి, అందుకనుగుణంగా పనిచేయాలని చెప్పి ఈవోగా నియమించినట్లు వివరించారు. లడ్డూ నాణ్యతపై అనుమానం తోనే 4 ట్యాంకర్లను ఎన్‌డీడీబీ పరీక్షలకు పంపామని, ల్యాబ్లో పరీక్షల తర్వాత ఎస్ వాల్యుల్లో భారీ వ్యత్యాసాలు వెలుగు చూశాయని వెల్లడించారు. వెంటనే ఈవో సదరు సంస్థలకు నోటీసులు ఇచ్చి, బ్లాక్ లిస్టో పెట్టడం వంటి చేయాల్సిన బాధ్యతలు నిర్వర్తించారని తెలిపారు. తదుపరి చర్యలకు నిపుణుల కమిటీ కూడా వేసి మళ్లీ టెండర్లు పిలిచారన్నారు.

అధికారం చేపట్టాక ఇలా అనేక పరిణామాలు చోటుచేసుకుని ఎన్నో వాస్తవాలు వెలుగు చూశాయని తెలిపారు. చేసిన తప్పుని సమర్థించుకుంటూ ప్రధానికి లేఖ రాయటానికి జగన్‌కి ఎంత ధైర్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. రాజకీయ ముసుగులో వచ్చిన నేరస్థుడు కాబట్టే జగన్ని ఎస్కోబార్ అన్నానని గుర్తుచేశారు. ఎంతో అపచారం చేసి సమర్థించుకుంటున్నారంటే ఏమనుకుంటున్నారని నిలదీశారు. నిన్నటి నుంచి ఒక్కొక్క స్టేట్మెంట్ చూస్తుంటే కడుపు రగిలిపోయి ఆవేశం వస్తోందని మండిపడ్డారు. టీటీడీ ఛైర్మన్గా చేసిన వైవీ సుబ్బారెడ్డి భార్య బైబిల్ పట్టుకుని తిరుగుతుందని గుర్తుచేశారు. మరో మాజీ ఛైర్మన్ భూమన తన ఇంట్లో పెళ్లిని క్రిస్టియన్ సంప్రదాయం ప్రకారం చేశాడన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నంతవరకు మతసామరస్యాన్ని కాపాడడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. తనకు నచ్చిన దేవుడికి పూజ చేసుకోవడం తన కర్తవ్యమన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినే విధంగా చేసిన అపచారాలన్నీ కప్పిపుచ్చుకుంటూ ఎదురు దాడి చేస్తే ఎలా అని ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో 3.75 లక్షల వీఐపీ టిక్కెట్లు ఇచ్చుకున్నారని తెలిపారు.

### తిరుమల లడ్డూ న్యాణ్యత



తిరుమల లడ్డూ న్యాణ్యత, సువాసనకు ఎంతో విశిష్టత ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్వామి మహత్యం ఉంది కాబట్టే ఎంతో మంది లడ్డూని కాపీరైట్ చేయాలనుకున్నా చేయలేకపోయారని, అంతటి విశిష్టత ఉన్న లడ్డూకి వాడే పదార్థాలకు రివర్స్ టెండరింగ్ పెట్టి నాణ్యత దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసిరకం వారికి గేట్లు తెరిచినట్లుగా రివర్స్ టెండరింగ్ నిబంధనలు మార్చేశారని మండిపడ్డారు. ఫలితంగా ప్రధాన సంస్థలు ఏవీ టెండర్లో పాల్గొనలేక పోయాయన్నారు. వైఎస్సార్సీపీ వచ్చీ రావడంతోనే ఆలయ ప్రతిష్ఠను దెబ్బతీశారని, ట్రస్టు బోర్డుల నియామకాలు ఓ గ్యాంబ్లింగ్గా మార్చేశారని ధ్వజమెత్తారు. ఇష్టానుసారంగా వీఐపీ టిక్కెట్లు అమ్ముకోవడం సహా కొండపై వ్యాపారాలు చేశారని ఆరోపించారు. అన్య మతస్తులను టీటీడీ ఛైర్మన్గా వేశారని, రాజకీయ కేంద్రంగా బోర్డుని వాడుకున్నారని దుయ్యబట్టారు. తిరుమల అన్నదానంలో భోజనం చేస్తేనే ఓ ప్రత్యేక అనుభూతి కలిగేలా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు.



### నేడు ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు

## శ్రీవారి ఆలయంలో శాంతి హెూమం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: తిరుమల లడ్డూ వివాదంపై టీటీడీ అధికారులతో ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సీఎంని ఆయన నివాసంలో టీటీడీ ఈవో శ్యామలరావు, ఉన్నతాధికారులు కలిశారు. ఈవో ఇచ్చిన ప్రాథమిక నివేదికపై చంద్రబాబు చర్చించారు. టీటీడీ ఆలయ సంప్రోక్షణపై సూచనలను సీఎంకి వివరించారు ఈవో. ఆలయాన్ని సంప్రోక్షణ చేస్తామనీ, మహాశాంతి యాగం చేస్తామని ఈవో శ్యామలరావు వివరించారు. టీటీడీ నిర్ణయాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సీఎం చంద్రబాబు, ఆగమ వైదిక ధార్మిక పరిషత్ లతో చర్చించి, భక్తుల విశ్వాసాలు, ఆలయ సంప్రదాయాలను కాపాడుతూ.. ఈ కార్యక్రమాలు చెయ్యాలని సూచించారు. రేపు ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు శ్రీవారి ఆలయంలో శాంతి హెూమం నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని అన్ని హిందూ ఆలయాలలో ఆయా ఆగమాల ప్రకారం హెూమాలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# మెగాస్టార్‌పై విషెస్ వెల్లువ

- చిరంజీవి గిన్నిస్ రికార్డుపై చంద్రబాబు, రేవంత్ రెడ్డి స్పందన
- 537 పాటల్లో 24 వేల డ్యాన్స్ స్టెప్పులతో చిరంజీవి రికార్డు
- భారతీయ సినీ చరిత్రలో అత్యంత ఫలప్రదమైన హీరోగా ఘనత
- సర్టిఫికెట్ ప్రదానం చేసిన గిన్నిస్ బుక్



అమరావతి : టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి అత్యధిక డ్యాన్స్ మూవ్ మెంట్స్ తో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించడం తెలిసిందే. నాలుగున్నర దశాబ్దాల సుదీర్ఘ కెరీర్ లో చిరంజీవి 156 సినిమాల్లో నటించారు. 537 పాటల్లో 24 వేల డ్యాన్స్ స్టెప్పులతో గిన్నిస్ బుక్ రికార్డు నమోదు చేశారు. ఇవాళ హైదరాబాదులో ఆయనకు గిన్నిస్ బుక్ వారు సర్టిఫికెట్ ప్రదానం చేశారు. దీనిపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి స్పందించారు. "మెగాస్టార్, పద్మవిభూషణ్ చిరంజీవి గారికి ఈ సందర్భంగా నా హృదయపూర్వక అభినందనలు. నటుడిగా, డ్యాన్సర్ గా భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన సినీ తారగా చిరంజీవిని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు గుర్తించడం హర్షణీయం. తన ప్రతిభ, కళతో తెలుగు సినిమాకు అసమాన సేవలు అందించారు. ఇది చిరంజీవి కీర్తికిరీటంలో మరో కలికితురాయి మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల ప్రతిష్ఠను మరింత ఇనుమడింపజేస్తుంది" అని ఏపీ సీఎం చంద్రబాబు వివరించారు. ప్రముఖ సినీ నటుడు శ్రీ కొణిదెల చిరంజీవి గారికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కడం తెలుగు వారు గర్వించదగిన విషయం అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ శుభ సందర్భంలో వారికి నా అభినందనలు అంటూ ట్వీట్ చేశారు.

**చిరంజీవి గారిది అద్భుతమైన ప్రస్థానం: కేటీఆర్**

మెగాస్టార్ చిరంజీవి గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించడం పట్ల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తొలి సినిమాతో అరంగేట్రం చేయడం నుంచి, అగ్రగామిగా నిలవడం వరకు చిరంజీవి గారిది ఎంత అద్భుతమైన ప్రస్థానం! అని అభివర్ణించారు. "సరిగ్గా ఇదే రోజున (సెప్టెంబరు 22) 1978లో చిరంజీవి గారు చిత్రసీమలో తనదైన ముద్ర వేశారు. ఇప్పుడు 46 ఏళ్ల తర్వాత భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత ఫలప్రదమైన హీరోగా ఆయన అసమాన ఘనతలను గుర్తించిన ప్రపంచం గిన్నిస్ బుక్ రికార్డుతో వేడుకగా జరుపుకుంటోంది. 156 సినిమాలు, 537 పాటలు, 24000 డ్యాన్స్ మూవ్ మెంట్స్, లెక్కలేనన్ని స్మృతులు... చిరంజీవి గారూ మీరు ఇప్పటికీ కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. సినిమా కళకు సరైన నిర్వచనంలా, అనేక తరాల వారిని సమ్మోహనంలో ముంచెత్తుతూ తెలుగు సినిమాకు గర్వకారణంలా నిలుస్తున్న మీకు శుభాభినందనలు" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

**లెజెండ్‌కు సెల్యూట్ చేస్తున్నాం: బీఆర్ఎస్ పార్టీ**

చిరంజీవి గిన్నిస్ బుక్ రికార్డు సొంతం చేసుకోవడం పట్ల బీఆర్ఎస్ పార్టీ స్పందించింది. లెజెండ్ సెల్యూట్ చేస్తున్నామని ఓ ప్రకటనలో తెలిపింది. "చిరంజీవి గారూ... గిన్నిస్ బుక్ రికార్డు స్థాపించిన మీకు అభినందనలు... 46 ఏళ్ల కెరీర్, 156 సినిమాలు, 537 పాటలు, 24000 డ్యాన్స్ స్టెప్పులు... అద్భుతమైన ఘనత... తెలుగు సినిమా గర్వించదగిన క్షణాలు" అంటూ బీఆర్ఎస్ పార్టీ ట్వీట్ చేసింది.

# సనాతనధర్మ పునీతుడైన 'పవన్ కళ్యాణ్'

- తిరుమల పవిత్ర లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై పవన్ చేపట్టిన 11 రోజులపాటు ప్రాయశ్చిత్త దీక్షతో దేశవ్యాప్తంగా చర్చ
- అసలు సనాతన ధర్మం అంటే అర్థమేంటో తెలుసుకోవడానికి నెటిజన్లు సర్వత్రా ఆసక్తి
- సనాతన అంటే శాశ్వతమైన, ధర్మం అంటే నియమం అని అర్థం చెప్పిన పవన్ కళ్యాణ్
- గత పాలకుల తీరుపై.. లడ్డు కల్తీ పై సీబీఐ ఎంక్వైరీకి డిమాండ్



లిఅమరావతి: అమృతతుల్యంగా... పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డు ప్రసాదం కల్తీ వ్యవహారం పై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ చేపట్టిన స్టాండ్ ను ప్రతీ ఒక్కరూ హర్షిస్తున్నారు. గత పాలకుల వికృత పోకడల ఫలితంగా తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదం అపవిత్రమైంది. జంతు అవశేషాలతో మాలిన్యమైంది. విశృంఖల మనస్కులే ఇటువంటి పాపానికి ఒడిగట్టగలరు. ఈ పాపాన్ని ఆదిలోనే పసిగట్టలేకపోవడం హైందవ జాతికే కళంకం. లడ్డు ప్రసాదంలో జంతు అవశేషాలు ఉన్నాయని తెలిసిన క్షణం తన మనసు వికలమైందని పవన్ కళ్యాణ్ ఇప్పటికే చెప్పారు. ఈ నేపథ్యంలో ఆయన ఆదివారం నుంచి నంబూరు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో చేపట్టిన 11రోజుల ప్రాయశ్చిత్త దీక్ష దేశవ్యాప్తంగా సంచలనమైంది. హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని, దేశవ్యాప్త హిందూ ధర్మపరిరక్షణకు ఆయన పూనుకున్నారని అన్నివైపుల నుంచి మద్దతు పెరుగుతుంది.

**'పవన్‌ దీక్షకు గత పాలకులతీరే కారణం:**

వైకుంఠ ధామంగా భావించే తిరుమల పవిత్రతకు, వేదాచారాలకు, ధార్మిక విధులకు కళంకం తెచ్చే విధంగా పెడపోకడలకు పాల్పడిన గత పాలకుల తీరు హిందూ ధర్మాన్ని పాటించే ప్రతి ఒక్కరినీ బాధించిందని పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు.

**అవసరమైతే సీబీఐ ఎంక్వైరీ జరగాలి:** లడ్డు ప్రసాదం తయారీలో జంతు అవశేషాలు ఉన్న నెయ్యిని వినియోగించారనే విషయం తీవ్ర క్షోభకు గురి చేసింది. ధర్మాన్ని పునరుద్ధరించుకొనే దిశగా అడుగులు వేసే తరుణం ఆసన్నమైందని.. అందులో భాగంగానే ఆయన ప్రాయాచ్చిత్తదీక్ష చేపట్టాల్సి వచ్చిందని వివరించారు. లడ్డులో వినియోగించే నెయ్యిలో జంతు కొవ్వు అవశేషాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించి వేగవంత నిర్ణయాలు తీసుకోవాలన్నారు. అవసరమైతే ఈ వ్యవహారంపై సీబీఐ ఎంక్వైరీకి ఆయన డిమాండ్ చేశారు. లిసనాతన ధర్మానికి అర్థం చెప్పిన పవన్ కళ్యాణ్:లి భారతదేశంలో నివసిస్తున్న ఎవరైనా కులమతాలకు అతీతంగా సనాతన ధర్మాన్ని ఆచరించాలి. సనాతన ధర్మం అంటే మతం కాదు ప్రాచీన కాలం నుండి అనుసరిస్తున్న ఒక జీవన విధానంగా పవన్ కళ్యాణ్ అర్థం చెప్పారు. ఆయన ఒక కులానికో, ప్రాంతానికో, మతానికో ప్రతినిధి కాదు. స్వచ్ఛమైన భారతదేశ ప్రజలకు ప్రతినిధిగా ఇప్పటికే నిరూపించుకున్నారు. మతాలకు అతీతంగా మనుషులంతా ఒక్కటేనని.. ఈశ్వర్, అల్లా, యేసు అయినా ఒక్కరే అని నమ్మే వ్యక్తి పవన్ కళ్యాణ్. అలాగే ప్రతీ మత విశ్వాసాలను అమితంగా విశ్వసించే వ్యక్తి ఆయన. అటు రామాలయానికి రూ.30 లక్షలు విరాళం ఇచ్చి, ఇటు మసీద్ కి రూ. 25లక్షలు విరాళం ఇచ్చి తన లౌకికవాదాన్ని చాటిచెప్పారు. వారి దృష్టిలో భగవద్గీతైనా, బైబిలైనా, ఖురానైనా ఎంతో పవిత్రమైన గ్రంథాలే.. తన ఇంట్లో ప్రతేటా క్రిస్మస్ వేడుకలు జరుపుకొంటానని పవన్ కళ్యాణ్ ఇప్పటికే పలు సందర్భాల్లో ప్రస్తావించడం తెలిసిందే, అలాగే ప్రతీరోజు పూజాపునస్కారాలు చేస్తారు. ఎన్నికల్లో తను నామినేషన్ వెయ్యడానికి వెళ్ళేటప్పుడుకూడా పిఠాపురంలో బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థనలు, భషీర్ బాబా ధర్గాలో దీవెనలు, కుక్కుటేశ్వర స్వామి ఆశీస్సులు అందుకొని సెక్యులరిజానికి సాక్షిగా పవన్ కళ్యాణ్ నిలబడ్డారు.

**ఏడుకొండలవాడా..! క్షమించు: పవన్‌కళ్యాణ్ :** తిరుమల ఏడుకొండలవాడా మా గత పాలకుల అపరాధానికి సంబంధించిన వ్యవహారంలో మేము ఇన్నాళ్ళూ గుర్తించనందుకు మమ్మల్ని క్షమించు. ప్రజా క్షేమాన్ని కాంక్షించి పోరాటంలో ఉన్న నాకు ఇటువంటి క్లేశం ఆదిలోనే నా దృష్టికి రాకపోవడం బాధించింది. కలియుగ దైవమైన బాలాజీకి జరిగిన ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని నమ్మే ప్రతి ఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవలసిందే. అందులో భాగంగా నేను ప్రాయశ్చిత్త దీక్ష చేయాలని సంకల్పించాను. 'దేవదేవా... నీ పట్ల గత పాలకులు చేసిన పాపాలను ప్రక్షాళన చేసే శక్తిని ఇవ్వమ'ని వేడుకుంటున్నాను.




**జగన్‌కి విశ్వాసం ఉందా..?: పవన్‌ప్రశ్న**

భగవంతుడిపై విశ్వాసం, పాప భీతి లేనివారే పవిత్ర లడ్డు ప్రసాదంలో జంతు కొవ్వును కలపడం.. ఇటువంటి అకృత్యాలకు ఒడిగడతారు. నా బాధేమిటంటే- తిరుమల తిరుపతి దేవస్థానం అనే వ్యవస్థలో భాగమైన బోర్డు సభ్యులు, ఉద్యోగులు సైతం అక్కడి తప్పిదాలను కనిపెట్టలేకపోవడం, కనిపెట్టినా నోరు మెదపకపోవడం. నాటి రాక్షస పాలకులకు భయపడి మిన్నకుండిపోయారా అనిపిస్తోంది. ఏదేమైనా ధర్మాన్ని పరిరక్షించడం నా ధ్యేయం. ధర్మో రక్షతి రక్షితః

# బాలినేనిని వదిలేది లేదు

- వైసీపీ ప్రభుత్వంలో తనపై 32 అక్రమ కేసులు పెట్టారు
- చంద్రబాబుని కూడా దూషించారు
- టీడీపీ కార్యకర్తలను వేధించారు
- బాలినేనిపై దామచర్ల ఫైర్

ఒంగోలు : ఒంగోలు రాజకీయాలు రోజురోజుకి హీటెక్కిపోతున్నాయి. ఈ నెల 26న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి జనసేనలో జాయిన్ కాబోతున్నారు. తొలిసారి ఒంగోలుకు వస్తుండటంతో బాలినేని అనుచరులు భారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే, బాలినేని చేరికను మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ వర్గం బాలినేని కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించింది. దీంతో మరోసారి ఒంగోలు పాలిటిక్స్ హీటెక్కాయి. బాలినేని వర్సెస్ దామచర్ల అన్నట్లుగా ఒంగోలు రాజకీయాలు మారాయి. జనసేనలో బాలినేని చేరికను టీడీపీ, జనసేన పాత వర్గాలు, బీజేపీ నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో బాలినేని తమను తీవ్ర ఇబ్బందులు పెట్టారని ఆరోపిస్తున్నారు. గతంలో తమపై అనేక కేసులు పెట్టారని, జైలుకి కూడా పంపించారని, కక్షపూరితంగా వ్యవహరించారని వాపోయారు. మహిళలు అని కూడా చూడకుండా దాడులు చేసిన దాఖలాలు కూడా ఉన్నాయని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ నెల 26న తాను జనసేనలో చేరబోతున్నట్లు బాలినేని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బాలినేని రాకను పురస్కరించుకుని ఆయన అనుచరులు భారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కూటమి నాయకుల ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలు పెట్టారు. జనసేన జెండా, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, వంగవీటి రంగాల ఫోటోలతో ఫ్లెక్సీలు తయారు చేశారు. అయితే, ఈ ఫ్లెక్సీలు పెట్టడంపై టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. గతంలో బాలినేని తమను ఎన్నో కష్టాలకు గురి చేశారి, ఎన్నో ఇబ్బందులు పెట్టారని, వాటన్నింటిని తాము ఎలా మర్చిపోతామని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ వర్గానికి చెందిన కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాలినేని ఫాలోవర్లు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను పూర్తిగా తొలగించేశారు. మున్సిపల్ సిబ్బంది కూడా రంగంలోకి దిగి.. ఫ్లెక్సీలను తీసుకెళ్లి మున్సిపల్ కార్యాలయంలో భద్రపరిచారు. కేవలం చిరంజీవి, నాగబాబు, కాపు నాయకుడు వంగవీటి రాధా ఫోటోలతో ఫ్లెక్సీలను తయారు చేయడం పెద్ద వివాదంగా మారింది. కూటమిలో మూడు పార్టీల నాయకులు ఉన్నారు. అయితే, టీడీపీ బీజేపీ నాయకులు ఫోటోలు పెట్టకుండా కేవలం జనసేన నేతల ఫోటోలు మాత్రమే పెట్టడం ఏంటని మండిపడుతున్నారు. ఈ వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారింది. మాజీ మంత్రి తాటిచెర్ల ఆంజనేయులు వర్థంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు మంత్రులు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ హాజరయ్యారు. ఆ సభలో ఎమ్మెల్యే దామచర్ల సంచలన వ్యాఖ్యలు చేశారు. జిల్లాలో టీడీపీని లేకుండా చేస్తానని చెప్పిన బాలినేని.. ఇప్పుడు ఏ దిక్కు లేకపోవడంతో జనసేనలో చేరబోతున్నారని మండిపడ్డారు. తన అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు, అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకే బాలినేని జనసేనలో చేరబోతున్నారని ఎమ్మెల్యే జనార్దన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఏ పార్టీలోకి వెళ్లినా బాలినేనిని వదిలే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే దామచర్ల తేల్చి చెప్పారు. కేసుల నుంచి ఆయన తప్పించుకోలేరని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో తనపై 32 అక్రమ కేసులు పెట్టారని, చంద్రబాబుని కూడా దూషించారని, టీడీపీ కార్యకర్తలను వేధించారని దామచర్ల మండిపడ్డారు.



# పెద్దిరెడ్డికి ఆయుధాలు వెనక్కి ఇవ్వొద్దు


- ఆయన ప్రజా ప్రతినిధా ? రౌడీనా?
- అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య వ్యాఖ్య

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డికి ఆయుధాలను తిరిగి వెనక్కి ఇవ్వొద్దని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికలకు ముందు తన దగ్గర ఉన్న బోర్ పిస్టల్, రివాల్వర్, డబుల్ బ్యారెల్ గన్ పోలీసులు తీసుకున్నారని తిరిగి వాటిని తనకు ఇప్పించాలని హైకోర్టులో వేసిన పిటీషన్ గురించి తెలుసుకుని షాక్ ఐనట్లు చెప్పారు. ఆయన ప్రజా ప్రతినిధా ? రౌడీనా ? అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పుంగనూరును అడ్డా చేసుకుని, ఆయుధాలు చేతబట్టి వీళ్ళు గుండాగిరీ చేస్తున్నారా ? అని ప్రశ్నించారు. మూడేసి ఆయుధాలు ఇచ్చి ఇలాంటి వారిని రాజకీయాలలో ప్రోతాహిస్తే, గనులు దోచేయకుండా..ఇసుకను బొక్కకుండా ఎలా ఉంటారు ? అని ప్రశ్నించారు. అమరావతి ఉద్యమంలో ప్రాణాలను ఫణంగా పెట్టిన పోరాడిన తమకు ప్రభుత్వం ఎలాంటి రక్షణ ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆయుధాలతో తిరుగుతూ ప్రజాప్రతినిధిగా పెద్దిరెడ్డి చెలామణి కావటం ప్రజాస్వామ్యానికే తీరని అవమానం అంటూ విరుచుకుపడ్డారు. ప్రభుత్వం పెద్దిరెడ్డికి ఆయుధాలు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని బాలకోటయ్య విజ్ఞప్తి చేశారు.

### నేను జనసేనలోకి వెళ్తుండడంవల్లే

# టీడీపీ ఎమ్మెల్యే కామెంట్స్

### మాజీ మంత్రి బాలినేని



ఒంగోలు ం టీడీపీ ఎమ్మెల్యే జనార్ధన్ తనపై చేసిన ఆరోపణలను ఖండిస్తున్నానని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి అన్నారు. హైదరాబాద్ నుంచి ఒంగోలుకు చేరుకున్న బాలినేని ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఆ ఆరోపణలపై తాను ఎప్పుడో సీఎం చంద్రబాబు నాయుడికి లేఖ రాశానని తెలిపారు. తాను ఈ నెల 26న జనసేనలోకి వెళ్తుండటంతో ఎమ్మెల్యే జనార్ధన్ తనపై లేనిపోని మాటలు మాట్లాడుతున్నారని చెప్పారు. తనపై విచారణ చేయించుకోవాలని ఎప్పుడో చెప్పానని తెలిపారు. ఒంగోలులో జరుగుతున్న పరిణామాలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళతానని అన్నారు. కాగా, బాలినేని జనసేన పార్టీలో చేరుతుండడంతో ఈ వ్యవహారంపై ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ స్పందిస్తూ వైసీపీ పాలన సమయంలో టీడీపీ కార్యకర్తలను బాలినేని ఇబ్బందులకు గురిచేశారని అన్న విషయం తెలిసిందే. టీడీపీ నేతలు, కార్యకర్తలపై బాలినేని అక్రమంగా కేసులు పెట్టించారని, తనపై కూడా 32 కేసులు పెట్టించారని చెప్పారు. ఈ నేపథ్యంలోనే బాలినేని శ్రీనివాస రెడ్డి స్పందించారు.



# వివాదంతో పెరిగిన లడ్డూ

# ఘుమఘుమలు

- భారీగా కొనుగోలు చేస్తున్న భక్తులు
- నెయ్యి మార్చినట్టు ప్రకటనే కారణం

**తిరుమల లడ్డూకి వినియోగించేది జంతువుల కొవ్వా? ఆవు నెయ్యా? ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యల తర్వాత భక్తుల్లో నెలకొన్న ప్రశ్న ఇది. యస్.! గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డు ప్రసాదం తయారీలో ఆవు నెయ్యికి బదులు జంతువుల కొవ్వు వినియోగించారని మండిపడ్డారు సీఎం చంద్రబాబు. ఈ వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఇక లడ్డూ ప్రసాదంపై సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు టీటీడీ మాజీ ఛైర్మన్, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మండిపడ్డారు. దీనిపై తన కుటుంబంతో సహా ప్రమాణం చేయడానికి సిద్ధమేనని చంద్రబాబుకు సవాల్ విసిరారు వైవీ సుబ్బారెడ్డి. ఇదిలా ఉంటే.. అసలు తిరుమల లడ్డూ తయారీ ఎలా జరుగుతుంది.? ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారు? 2021వ సంవత్సరం నుంచి ఇప్పటిదాకా అసలేం జరిగింది.? ఆ వివరాలు..**



## తిరుపతి లడ్డూ వివాదంలో 10 ముఖ్యాంశాలు

1. తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా వైఎస్ జగన్ ప్రభుత్వం వ్యవహరించిందని చంద్రబాబు ఆరోపించారు. లడ్డూ తయారీకి ఉపయోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు కూడా ఉందనే విషయం తేలిందని ఆయన చెప్పారు. తిరుమల పవిత్రతను కాపాడే ప్రయత్నాలు ప్రారంభించామని ఈ నెల 18న టీడీపీ, బీజేపీ, జనసేన ఎమ్మెల్యేల సమావేశంలో ఆయన వ్యాఖ్యలు చేశారు.
2. లడ్డూ తయారీ కోసం ఉపయోగించిన నెయ్యిలో పందికొవ్వు, గొడ్డు కొవ్వు, చేపనూనె ఉందని ఎన్ డీ డీ బీ కాఫ్ సంస్థ నివేదిక తెలిపిందని టీటీడీ ఈవో జె. శ్యామలరావు చెప్పారు. నెయ్యి నాణ్యత ఎస్ విలువ 97.96 నుంచి 102.04 మధ్య ఉండాల్సి ఉండగా... పరిమితికి మించి 116.09గా ఉందని తేలింది.
3. డైవర్షన్ రాజకీయాల్లో భాగంగా చంద్రబాబు నెయ్యి అంశాన్ని తెరమీదికి తెచ్చారని ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. కల్తీ నెయ్యి వ్యవహారం కట్టుకథ అని ఆయన చెప్పారు. నెయ్యి సరఫరా చేసే ప్రతి ట్యాంకర్ ఎన్ ఏబీఎల్ సర్టిఫికెట్ తెస్తారని ఆయన గుర్తు చేశారు.
4. నెయ్యి విషయంలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై తిరుమల ఆలయంలో ప్రమాణం చేసేందుకు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. మరోవైపు తనపై చంద్రబాబు ప్రభుత్వం విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ విచారణను రద్దు చేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.
5. తిరుపతి లడ్డూ తయారీకి 50 ఏళ్లుగా కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ నందిని బ్రాండ్ నెయ్యిని సరఫరా చేస్తోంది. అయితే 2023 తర్వాత ఈ సంస్థ టీటీడీకి నెయ్యిని సరఫరా చేయలేదు. తక్కువ ధరకు నెయ్యి సరఫరా చేయడం సాధ్యం కాదని కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ టెండర్ ప్రక్రియకు దూరంగా ఉంది.
6. నెయ్యి కల్తీకి బాధ్యులైన ఏ ఒక్కరిని కూడా వదలబోమని చంద్రబాబు చెప్పారు. తిరుమలకు 200 ఏళ్ల చరిత్ర ఉంది. భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయనే బాధ నాకూ ఉందన్నారు.
7. బాలాజీ లడ్డూ తయారీకి ఉపయోగించే నెయ్యిలో జంతువుల కొవ్వుందని తేలడం అపచారమని తిరుమల మాజీ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులు చెప్పారు. గతంలో తాను అప్పటి టీటీడీ ఈవో, ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లినట్టుగా చెప్పారు.
8. దేశంలోని అన్ని దేవాలయాలకు సంబంధించిన సమస్యలను పరిశీలించేందుకు జాతీయస్థాయిలో సనాతన ధర్మ రక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. తిరుపతి లడ్డూకు ఉపయోగించిన నెయ్యి కల్తీలో బాధ్యులను వదలబోమని ఆయన చెప్పారు.
9. లడ్డూ తయారీకి ఉపయోగించిన నెయ్యిని సరఫరా చేసిన ఏఆర్ డెయిరీ సంస్థ తమ సంస్థపై వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చింది. నియమ నిబంధనల మేరకే నెయ్యిని సరఫరా చేశామని ప్రకటించింది.
10. లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు తప్పుడు ప్రచారంతో నీచరాజకీయాలకు తెరతీశారని టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి విమర్శించారు. విష ప్రచారం, నీచ రాజకీయాలు చేయడమే చంద్రబాబు పనిగా పెట్టుకున్నారని ఆయన మండిపడ్డారు.

తిరుమల లడ్డూ తయారీలో చాలా జాగ్రత్త తీసుకుంటారు. తిరుమల లడ్డూకు ప్రతీ రోజూ 300-500 లీటర్ల నెయ్యిని వినియోగిస్తుంది టీటీడీ. టీటీడీ మార్కెటింగ్ విభాగం ద్వారా నెయ్యిని కొనుగోలు చేస్తోంది. ప్రతి 6 నెలల కొకసారి టెండర్లు పిలిచి ఇ-ప్రోక్యూర్ మెంట్ ద్వారా నెయ్యిని సమకూర్చుకుంటుంది. నెయ్యి నాణ్యతను పరీక్షించేందుకు ల్యాబ్ కూడా తిరుమలలోనే ఉంది. ఇన్ని అంచెలు దాటి కల్తీ నెయ్యి, అది కూడా జంతువుల కొవ్వు నుంచి తీసింది వాడటం అనే టాపిక్ భక్తులను ఆందోళనకు గురిచేస్తోంది. 2021 మార్చి వరకు టీటీడీకి కర్ణాటక మిల్క్ ఫెడరేషన్‌కు చెందిన నందిని బ్రాండ్ నెయ్యి సరఫరా అయ్యేది. 2021 మార్చి లో జరిగిన టెండర్లలో ఎల్-3 గా నిలిచింది. అయినా కూడా ఎల్-1, ఎల్-2 అనుమతితో కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ తిరుమలకు అవసరైన నెయ్యిలో కేవలం 20 శాతం సప్లై చేసింది. ఆ తర్వాత నుంచి మాత్రం టెండర్ ప్రక్రియలోనే పాల్గొనలేదు. యూపీకి చెందిన ప్రీమియర్ ఎల్-1 గా, ఎల్-2గా ఆల్ఫా కంపెనీలు నెయ్యి సరఫరా చేసేందుకు అర్హత పొందగా కేజీ నెయ్యి రూ. 424 లు ప్రకారం టీటీడీకి సప్లై చేసేలా ఒప్పందం కుదుర్చుకుంది. అయితే ఈ ధరకు తమకు గిట్టుబాటు కాదంటూ కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ టెండర్ ప్రక్రియలోనే పాల్గొనలేదు. టీటీడీకి నాణ్యమైన నెయ్యిని తక్కువ ధరకు సరఫరా చేయలేమని ఫెడరేషన్ తేల్చి చెప్పింది. దీంతో తక్కువ ధరకు నాసిరకం నెయ్యి కొనుగోలు చేస్తుందంటూ టీటీడీపై ఆరోపణలు వెల్లువెత్తాయి.

### భారీగా లడ్డూకు డిమాండ్

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి మహా ప్రసాదమైన లడ్డూకు డిమాండ్ భారీగా పెరిగింది. ఈ మధ్య కాలంలో తిరుమల లడ్డూ ప్రసాదం విషయం దేశ వ్యాప్తంగా సంచలనం అయిన సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా హిందువులు ఎంతో పుణ్యంగా భావించే తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రం అయిపోయిందన్న ఆరోపణలు వారి మనోభావాలను బాగా దెబ్బతీశాయి. లడ్డూ కోసం వినియోగించే స్వచ్ఛమైన ఆవు నెయ్యి కల్తీ అయిందని, ఆ నెయ్యిలో జంతువుల కొవ్వు, చేపనూనె కలిసిందన్న రిపోర్టులు హిందువుల ఆగ్రహానికి కారణం అయ్యాయి. ఏపీలో గత ప్రభుత్వం ఉండగా ఈ భారీ తప్పిదం జరిగిందని అధికార పార్టీ ఆరోపిస్తోంది. వారి హాయాంలోనే నెయ్యి కాంట్రాక్టర్‌లను మార్చడంతో ఈ వివాదం వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం మెడకు చుట్టుకుంది.

అయితే, తిరుమల లడ్డు చుట్టూ వివాదాలు తలెత్తిన నేపథ్యంలో లడ్డూ విక్రయాలు తగ్గి ఉంటాయని భావించినప్పటికీ అందుకు విరుద్ధంగా పరిస్థితులు ఉన్నాయి. తిరుమల లడ్డూ విక్రయాలు విపరీతంగా పెరిగాయి. లడ్డూ విక్రయాలపై నెయ్యి వివాదం ప్రభావం చూపలేదని దీన్ని బట్టి అర్థం అవుతోంది. లడ్డూ తయారీలో అపశ్రుతులు జరిగినా.. శ్రీవారి లడ్డూను పరమ పవిత్రంగానే భక్తులు భావిస్తున్నారు. గత నాలుగైదు రోజులుగా శ్రీవారి లడ్డూ వివాదం జరుగుతుండగా అనూహ్యంగా సెప్టెంబరు 19 నుంచి లడ్డూ విక్రయాలు పెరుగుతూ వచ్చాయి. 19వ తేదీన 3.59 లక్షలు, 20వ తేదిన 3.16 లక్షలు, 21 వ తేదీ 3.66 లక్షల లడ్డూలను శ్రీవారి భక్తులు కొనుగోలు చేశారు.

### నెయ్యి కాంట్రాక్టర్‌ను మార్చిన ప్రభుత్వం

తిరుమలకు సరఫరా చేస్తున్న నెయ్యి కాంట్రాక్టర్ గతంలో తమిళనాడుకు చెందిన ఏఆర్ ఫుడ్స్ కాగా.. వారు సరఫరా చేసిన ఆవు నెయ్యిలోనే జంతు నూనెల అవశేషాలు ఉన్నట్లుగా ఎన్‌డీడీబీ రిపోర్టులో వెల్లడైంది. అయితే, తాము స్వచ్ఛమైన నెయ్యినే సరఫరా చేశామని ఏఆర్ ఫుడ్స్ చెబుతోంది. ఈ కల్తీ రిపోర్టులు వచ్చాయన్న కారణంతో ప్రస్తుత ప్రభుత్వం నెయ్యి కాంట్రాక్టర్ ను మార్చినట్లుగా ప్రకటించింది. అంతేకాక, లడ్డూ తయారీలో వాడే పదార్థాల నాణ్యతను కూడా మరింత పెంచామని, తద్వారా సువాసన, రుచి మరింత పెరిగిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

### స్వచ్ఛమైన ఆవు నెయ్యితోనే ప్రసాదం - ఈవో

ప్రస్తుతం తిరుమలలో స్వచ్ఛమైన ఆవు నెయ్యిని వాడ శ్రీవారి లడ్డూ ప్రసాదాలను తయారు చేస్తున్నట్లు టీటీడీ ఈవో జె శ్యామలరావు రెండు రోజుల క్రితం స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్నందున, స్వచ్ఛమైన ఆవు నెయ్యిని ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా లడ్డూల నాణ్యత తక్కువగా ఉందని భక్తుల నుండి అభిప్రాయాన్ని స్వీకరించిన తరువాత పోటు కార్మికులతో మాట్లాడిన తరువాత, మొదటిసారిగా నెయ్యి శాంపుల్స్ ను పరీక్ష కోసం బయటి ల్యాబ్‌కు టీటీడీ పంపిందన్నారు. ప్రస్తుతం టీటీడీకి ఐదు నెయ్యి సరఫరాదారులు ఉన్నారని అన్నారు. వారి ధరలు రూ. 320 నుండి రూ. 411 మధ్య ఉన్నాయని, వారి పేర్లు ప్రీమియర్ అగ్రి ఫుడ్స్, కృపరామ్ డైరీ, వైష్ణవి, శ్రీ పరాగ్ మిల్క్, ఏఆర్ డెయిరీ. ప్రాథమికంగా ఈ రేట్లతో స్వచ్ఛమైన నెయ్యిని సరఫరా చేయడానికి ముందుకు వచ్చాయన్నారు. కల్తీ నెయ్యిని పరీక్షించడానికి నమూనాలను బయటి ల్యాబ్‌లకు పంపుతామని, కల్తీ అని తేలితే బ్లాక్‌లిస్ట్ చేయనున్నట్లు వారిని హెచ్చరించినట్లు తెలిపారు. హెచ్చరించిన తర్వాత కూడా, ఏఆర్ ఫుడ్స్ పంపిన 4 నెయ్యి ట్యాంకర్లు నాణ్యత లేనివిగా ప్రాథమికంగా గుర్తించామన్నారు.

### చర్యలు ఉంటాయి - కేంద్రమంత్రి నడ్డా

తిరుమల శ్రీవారి మహా ప్రసాదం లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వులు కలిపినట్లు వచ్చిన ఆరోపణలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జయ ప్రకాశ్ నడ్డా దీనిపై స్పందించారు. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదికను ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడిని కోరారు. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో నడ్డా మాట్లాడుతూ తాను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో మాట్లాడానని, వారి వద్ద ఉన్న సమాచారాన్ని పంపించమని చెప్పానని అన్నారు. కేంద్రం ఈ విషయంలో రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.











## రాహుల్ అవకాశాలని వృథా చేయకూడదు

చెన్నై: చెపాక్ వేదికగా బంగ్లాదేశ్తో జరిగిన తొలి టెస్ట్లో భారత్ ఘన విజయం సాధించింది. 515 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లా 234 పరుగులకే ఆలౌటైంది.
దీంతో భారత్ 1-0తో ఆధిక్యంలో ఉంది. ఈ నేపథ్యంలో భారత బ్యాటర్ కేఎల్ రాహుల్ ప్రదర్శనపై ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే టీ20 జట్టులో స్థానం కోల్పోయిన రాహుల్కి ఈ సిరీస్ కీలకంగా మారింది. కానీ బంగ్లా సిరీస్ తొలి టెస్ట్లో అంతగా ఆకట్టుకోలేకపోయాడు. తొలి ఇన్నింగ్స్లో 52 బంతులు ఎదుర్కొని కేవలం 16 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచినా రెండో ఇన్నింగ్స్లో కాస్త దూకుడు ప్రదర్శించాడు. 19 బంతుల్లో నాలుగు బౌండరీలు సహా 22 పరుగులు చేసి నాటౌట్గా నిలిచాడు. అయితే, మొదటి ఇన్నింగ్స్లో ఇంకొన్ని పరుగులు చేస్తే బాగుండేదని భారత మాజీ ఆటగాడు, వ్యాఖ్యాత రవిశాస్త్రి కేఎల్ రాహుల్ని ఉద్దేశించి వ్యాఖ్యానించాడు.
ఒక బ్యాటర్ తన సామర్థ్యాన్ని పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉంటుందని, వచ్చిన అవకాశాన్ని వృఎధా చేయనివ్వకూడదని పేర్కొన్నాడు.
కేఎల్ రాహుల్కి ఆడగల నైపుణ్యం, అనుభవం ఉంది. దానిని అతడు గ్రహించుకోవాలి. తాను అద్భుత ప్రదర్శన చేయగలనన్న అనే నమ్మకంతో గ్రౌండ్లో అడుగుపెట్టిన రోజు ఒక భిన్నమైన ఆటగాడిగా నిలుస్తాడు. రాహుల్ కెరీర్లో అద్భుతమైన ఇన్నింగ్స్లు ఉన్నాయి. 2021 లార్డ్స్లో సెంచరీ సాధించిన క్షణాలూ ఉన్నాయి. ఇవన్నీ అతని ఆటతీరుకి నిదర్శనం. అంతర్జాతీయ క్రికెట్లో 8వేల పరుగుల మైలురాయిని దాటినప్పుడు, తాను ఆడగలననే నమ్మకంతో లేడనే భావన స్పష్టంగా తెలిసింది. నిలకడగా ఆడుతూ, మంచి ప్రదర్శనలు ఇస్తే తప్ప తుది జట్టులో అతని స్థానం అలాగే ఉండదు అని వెల్లడించాడు.

# బంగ్లాపై భారత్ ఘన విజయం



- బంగ్లాతో రెండు టెస్టుల సిరీస్‌లో భారత్ బోణీ
- లోకల్ బాయ్ అశ్విన్‌కు ఆరు వికెట్లు
- సిరీస్‌లో 1-0తో ఆధిక్యం
- 27నుంచి కాన్పూర్‌లో రెండో టెస్టు

చెన్నై: తొలి టెస్టులో బంగ్లాదేశ్పై భారత్ ఘన విజయం సాధించింది. 515 పరుగుల భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లా 234 పరుగులకు ఆలౌటైంది. భారత్ 280 పరుగుల తేడాతో గెలిచింది. బంగ్లా కెప్టెన్ షాంటో (82) హాఫ్ సెంచరీ సాధించాడు. భారత సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆరు వికెట్లు పడగొట్టాడు. రవీంద్ర జడేజా 3, బుమ్రా ఒక వికెట్ తీశారు. తొలి ఇన్నింగ్స్లో భారత్ 376 పరుగులు చేయగా.. బంగ్లాదేశ్ 149 పరుగులకే ఆలౌటైంది. అనంతరం భారత్ రెండో ఇన్నింగ్స్లో 287/4 స్కోరు వద్ద డిక్లేర్డ్ చేసింది. దీంతో రెండు టెస్టుల సిరీస్లో భారత్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రెండో టెస్టు సెప్టెంబర్ 27 నుంచి కాన్పూర్ వేదికగా ప్రారంభం కానుంది.

**కాసేపే పోరాటం..**


ఓవర్నైట్ 158/4 స్కోరుతో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన బంగ్లాదేశ్ను కెప్టెన్ షాంటోతో కలిసి షకిబ్ అల్ హసన్ (25) కాసేపు అడ్డుకోగలిగాడు. వీరిద్దరూ ఐదో వికెట్కు 48 పరుగులు జోడించారు. ఎప్పుడైతే లోకల్ బాయ్ రవిచంద్రన్ అశ్విన్ బంతిని అందుకొన్నాడో.. భారత్కు వికెట్లు రావడం ప్రారంభించాయి. షకిబ్ను ఔట్ చేసిన అశ్విన్ నాలుగో రోజు వికెట్ల వేటను ప్రారంభించాడు. అద్భుతమైన బంతికి లిటన్ దాస్ (1)ను జడేజా బోల్తా కొట్టించాడు. చివరి ఆరు వికెట్లలో అశ్విన్, జడ్డూ చెరో మూడు వికెట్లు పడగొట్టారు. లంచ్ బ్రేక్ లోపే బంగ్లాను ఆలౌట్ చేశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్గా రవిచంద్రన్ అశ్విన్ నిలిచాడు. తొలి ఇన్నింగ్స్లో సెంచరీతోపాటు ఆరు వికెట్లు తీసిన బౌలర్గా ఘనత సాధించాడు. అశ్విన్ ఇప్పటి వరకు టెస్టుల్లో 37 సార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు.

**డబ్ల్యూటీసీలో భారత్ పాయింట్లు ఇలా..**

బంగ్లాపై భారీ విజయంతో టీమ్ఇండియా ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ పాయింట్ల పట్టికలో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. ప్రస్తుతం భారత్ 71.07 శాతంతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. బంగ్లాదేశ్ 39.3 శాతంతో ఆరో స్థానానికి పడిపోయింది.

## వాల్ష్, లయన్ రికార్డులు బద్ధలు కొట్టిన అశ్విన్..!

భారత్ స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ బంగ్లాదేశ్తో జరిగిన తొలి టెస్ట్లో పలు రికార్డులు బద్ధలు కొట్టాడు. తాజాగా ఇప్పటి వరకు టెస్ట్లో అత్యధిక వికెట్ల జాబితాలో 8వ స్థానంలో ఉన్న కోట్నీ వాల్ష్ను వెనక్కి నెట్టేశాడు. ఇప్పటి వరకు 519 వికెట్లతో ఈ స్థానంలో ఉన్న కరేబియన్ బౌలర్ ఇప్పుడు తొమ్మిదో స్థానానికి పరిమితం అయ్యాడు. ఇక అశ్విన్ 522 వికెట్లతో ఈ స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో మురళీధరన్ (800), వార్న్ (708), అండర్సన్ (704), కుంబ్లే (619), స్టువర్ట్ బ్రాడ్ (604), మెక్గ్రాత్ (563), లయన్ (530) మాత్రమే అశ్విన్ కంటే ముందున్నారు.
మరో 9 వికెట్లు తీస్తే ఆస్ట్రేలియా బౌలర్ నాథన్ లయన్ను దాటేస్తాడు. అతడిదే మరో రికార్డును మాత్రం అశ్విన్ తాజాగా దాటేశాడు. అదే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్లో అత్యధిక సార్లు ఐదు అంతకంటే ఎక్కువ వికెట్లు సాధించిన బౌలర్గా యాష్ నిలిచాడు. ఈ ఫీట్ను అతడు మొత్తం 11 సార్లు సాధించాడు. అదే లయన్ (10), కమిన్స్ (8), బుమ్రా (7), హాజిల్వుడ్ (6), సౌథీ (6) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు.
భారత్ తరఫున నాలుగో ఇన్నింగ్స్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్గా యాష్ మరో ఘనత సాధించాడు. అతడు మొత్తం చివరి ఇన్నింగ్స్లో 99 వికెట్లు సాధించాడు. ఈ జాబితాలో 94 వికెట్లతో కుంబ్లే రెండోస్థానంలో ఉన్నాడు.
అశ్విన్ వయసు 38 ఏళ్ల ఐదు రోజులు. భారత్ తరఫున టెస్ట్ మ్యాచ్లో ఐదు వికెట్ల ఘనత సాధించిన అత్యధిక వయస్కుడు ఇప్పుడు అతడే. 69 ఏళ్ల క్రితం విను మన్కడ్ నెలకొల్పిన ఈ రికార్డును కూడా అతడు దాటేశాడు.
టెస్టుల్లో అత్యధిక సార్లు ఐదు వికెట్లు తీసిన రెండో బౌలర్గా యాష్ నిలిచాడు. 37 సార్లు అతడు ఐదు వికెట్ల ఘనత సాధించాడు. అశ్విన్ 101 టెస్టుల్లో ఈ ఘనత సాధించాడు. ఈ జాబితాలో తొలి స్థానంలో ముత్తయ్యా మురళీధరన్ (67) తొలిస్థానంలో నిలిచాడు. షేన్ వార్న్ కూడా 37 సార్లు తీసినా.. అందుకోసం 143 టెస్టులు పట్టాయి.
నేడు ఓవర్నైట్ 158/4 స్కోరుతో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన బంగ్లాదేశ్ను కెప్టెన్ షాంటోతో కలిసి షకిబ్ అల్ హసన్ (25) కాసేపు పతనాన్ని అడ్డుకోగలిగాడు. వీరిద్దరూ ఐదో వికెట్కు 48 పరుగులు జోడించారు. ఎప్పుడైతే యాష్ బంతిని అందుకొన్నాడో..
భారత్కు వికెట్లు రావడం ప్రారంభించాయి.
షకిబ్ను ఔట్ చేసిన అశ్విన్ నాలుగో రోజు వేటను ప్రారంభించాడు. అద్భుతమైన బంతికి లిటన్ దాస్ (1)ను జడేజా బోల్తా కొట్టించాడు. చివరి ఆరు వికెట్లలో అశ్విన్, జడ్డూ చెరో మూడు పంచుకొన్నారు. లంచ్ బ్రేక్ లోపే బంగ్లాను ఆలౌట్ చేశారు.




మేం ఎక్కడైనా ఇంతే..


## విజయమే మా లక్ష్యం



చెన్నై: తొలి టెస్టులో బంగ్లాదేశ్ను ఓడించడంలో బౌలర్లు కీలక పాత్ర పోషించారని.. స్పిన్ ఆల్రౌండర్లు రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా అద్భుత ఆటతీరు ప్రదర్శించినట్లు భారత కెప్టెన్ రోహిత్ శర్మ వెల్లడించాడు. సెంచరీలు బాదిన శుభ్మన్ గిల్, రిషభ్ పంత్పైనా ప్రశంసల వర్షం కురిపించాడు. బంగ్లాను 280 పరుగుల తేడాతో టీమ్ఇండియా ఘన విజయం సాధించింది. గెలిచిన అనంతరం రోహిత్ శర్మ మాట్లాడాడు. అద్భుత విజయం సాధించాం. చాన్నాళ్ల తర్వాత టెస్టు క్రికెట్ ఆడాం. కానీ, క్రికెట్ నుంచి బయటకు వెళ్లలేదు.
వరుసగా మ్యాచ్లు ఆడుతూనే ఉన్నాం. వారం ముందే ఇక్కడికి వచ్చాం. అనుకున్నట్లుగానే ఫలితం రాబట్టాం. ప్రతి ఒక్కరూ తమ పాత్ర పోషించారు. రిషభ్ పంత్ టెస్టుల్లోకి అడుగు పెట్టి దాదావు 20 నెలలు అయింది. ఐపీఎల్, వరల్డ్ కప్లో ఆడినప్పటికీ.. దులీప్ ట్రోఫీ అతడికి చాలా ఉపయోగపడింది. గిల్ కూడా మళ్లీ టెస్టుల్లో మంచి ప్రదర్శన ఇచ్చాడు.
మేం భారత్లో ఆడినా.. వెలుపల ఆడినా ఎలాంటి పరిస్థితుల్లోనైనా విజయం సాధించేందుకు పోరాడతాం. జట్టును అన్ని విధాలుగా బలోపేతం చేసుకున్నాం. నాణ్యమైన పేసర్లూ ఉన్నారు. లోకల్ బాయ్ రవిచంద్రన్ అశ్విన్కు తోడుగా రవీంద్ర జడేజా చెలరేగిపోయారు. బ్యాటింగ్లోనూ తమ సత్తా ఏంటో మరోసారి నిరూపించారు. అశ్విన్ గురించి ప్రత్యేకంగా చెప్పేదేంలేదు. భారత్ తరఫున ఆడనప్పుడూ స్థానికంగా జరిగే తమిళనాడు ప్రీమియర్ లీగ్లో అశ్విన్ ఆడాడు. అతడికి ఇది కూడా కలిసొచ్చే అంశమే. టీఎన్పీఎల్లో చాలాసార్లు బ్యాటింగ్ చేయడం మేం గమనించాం అని రోహిత్ తెలిపాడు.

**ఇక్కడే స్టాండ్స్లో కూర్చొని ఎన్నో మ్యాచ్లు చూశా: అశ్విన్**

చెన్నైలో సొంత ప్రేక్షకుల మధ్య మ్యాచ్ ఆడటం ఎప్పుడూ ప్రత్యేకమే. ఇక్కడ సీట్లలో కూర్చొని ఎన్నోమ్యాచ్లు చూశా.
స్టేడియాన్ని చాలా బాగా పునర్నిర్మించారు. నేనెప్పుడైనా సరే మ్యాచ్ను ఆస్వాదిస్తా. అప్పుడే మనమేంటో బయటకు తెలుస్తుంది. చివరి వరకూ పోరాడి విజయం సాధించడం ఎలాగో మన సహచరులు ఎన్నోసార్లు చేసి చూపించారు. తొలి ఇన్నింగ్స్లో శతకం చేయడానికి ప్రధాన కారణం రవీంద్ర జడేజా. అతడికి ధన్యవాదాలు చెబుతున్నా. తన మద్దతు లేకపోతే చాలా కష్టమయ్యేది. గతంలో ఎన్నో ఇబ్బందులు పడ్డా. వాటన్నింటిని నుంచి బయటపడటం కోసం తీవ్రంగా శ్రమించా అని అశ్విన్ వెల్లడించాడు.



# ఏ స్థానంలో వచ్చినా ఒకే..

### బాగా ఆడటమే ముఖ్యం : శుభమన్ గిల్

చెన్నై: చెన్నై వేదికగా బంగ్లాదేశ్తో జరిగిన తొలి టెస్టులో భారత్ ఘన విజయం సాధించింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లా 234 పరుగులకు ఆలౌటైంది. అయితే, రెండో ఇన్నింగ్స్లో మ్యాచ్ ప్రారంభంలోనే ఓపెనర్లు ఇద్దరూ పెవిలియన్ చేరడంతో మూడో స్థానంలో వచ్చిన శుభ్మన్ గిల్.. రిషభ్ పంత్తో కలిసి దూకుడుగా ఆడాడు. వీరిద్దరూ చేసిన శతకాలతో టీమ్ఇండియాకు భారీ ఆధిక్యం లభించింది. ఇక సుదీర్ఘ ఫార్మాట్ క్రికెట్ జట్టులో మూడో స్థానంలో ఎవరిని ఆడించాలనే దానిపై చాలా కాలంగా చర్చలు జరుగుతున్నాయి.
2023లో పుజారా స్థానాన్ని అందివచ్చుకున్న శుభ్మన్ గిల్ వెస్టిండీస్ పర్యటనలో భాగంగా మూడు ఇన్నింగ్స్లు ఆడి 45 పరుగులు మాత్రమే చేశాడు. ఆ తర్వాత దక్షిణాఫ్రికా పర్యటన నుంచి స్వదేశంలో జరిగిన ఇంగ్లండ్ సిరీస్ వరకు పేలవ ప్రదర్శనలు ఇస్తూ వచ్చాడు.
ఆ తర్వాత పుంజుకుని వైజాగ్లో జరిగిన రెండో టెస్టులో కీలక సెంచరీ చేశాడు. ఆ తర్వాత వరుస ఫిఫ్టీలు, సెంచరీలతో అద్భుత ప్రదర్శన కనబరుస్తూ అతడి స్థానంపై వస్తోన్న విమర్శకులకు చెక్ పెట్టాడు. అయితే మూడో స్థానంపై వస్తోన్న చర్చల గురించి గిల్ స్పందించాడు.
నేను పరుగులు చేయనప్పటికీ ఈ స్థానంలో ఆడగలననే ఎప్పుడూ భావించాను. ఏ స్థానంలో ఆడామన్నది విషయం కాదు. నా ప్రదర్శన ఎలా ఉంది అనేది ముఖ్యం. నాకు పిచ్ ఎలా ఉన్నా ఎదుర్కోగలననే నమ్మకం ఉంది. ఇండియా ఏ, రంజీ ట్రోఫీల్లో ఆడినప్పుడు 5,4,3వ స్థానాల్లో కూడా బ్యాటింగ్కు వచ్చి పరుగులు చేశాను. ఓపెనింగ్లో కూడా పరుగులు సాధిస్తాననే నమ్మకం నాకుంది అని గిల్ వెల్లడించాడు.
ఇక బంగ్లాదేశ్తో జరిగిన తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్లో డకౌట్గా వెనుదిరిగిన గిల్.. రెండో ఇన్నింగ్స్లో శతకం(119)తో చెలరేగిపోయాడు. పంత్తో కలిసి జట్టుకు భారీ స్కోర్ అందించాడు.

రోహిత్ కచ్చితంగా

## టైమర్ పెట్టి ఉంటాడు

### రోహిత్ శర్మ, అశ్విన్ మధ్య సరదా సన్నివేశం



చెన్నై: చెన్నై చెపాక్ వేదికగా బంగ్లాదేశ్తో జరిగిన తొలి టెస్టులో భారత్ 280 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఒకవైపు తొలి ఇన్నింగ్స్లో శతకం.. మరోవైపు రెండో ఇన్నింగ్స్లో ఆరు వికెట్లు పడగొట్టి.. అద్భుత ప్రదర్శన చేసిన అశ్విన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్గా నిలిచాడు. మ్యాచ్ అనంతరం వ్యాఖ్యాత హర్షా భోగ్లే, కెప్టెన్ రోహిత్ శర్మ, ఆల్రౌండర్ అశ్విన్ మధ్య సరదా సన్నివేశం చోటు చేసుకుంది. ప్రజెంటేషన్ వేడుకలో రోహిత్ శర్మ.. హర్షా భోగ్లేతో సుదీర్ఘంగా మాట్లాడాడు. ఆ తర్వాత అశ్విన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ టైటిల్ తీసుకోవడానికి పిలిచినప్పుడు రోహిత్ అతడికి సరదాగా ఓ సవాలు విసిరాడు. తన లాగా ఎక్కువ సేపు కాకుండా తొందరగా సంభాషణ పూర్తి చేయాలని చెప్పడంతో అశ్విన్ ఆ విషయాన్ని గుర్తు చేసుకుంటూ తన సంభాషణని ముగించాడు.
మనం సుదీర్ఘంగా మాట్లాడుకోవడానికి అవకాశం లేదు. ఎందుకంటే రోహిత్ నాకు ముందే కండీషన్ పెట్టాడు. మన సంభాషణ ఎంతసేవు కొనసాగుతుందో తెలుసుకోవడానికి అతడు కచ్చితంగా టైమర్ పెట్టి ఉంటాడు. దీంతో ఇప్పుడు అతడి కంటే తొందరగా నా సంభాషణ పూర్తి అవుతుంది అని అశ్విన్ చెప్పడంతో కెమెరాలన్నీ రోహిత్ వైపు మళ్లాయి. దీంతో రోహిత్, అశ్విన్తో పాటు అక్కడ ఉన్న వారందరూ నవ్వుకున్నారు.
అంతకుముందు ఆల్రౌండర్ అశ్విన్ని ఉద్దేశిస్తూ రోహిత్ మాట్లాడాడు. మీతో మాట్లాడటానికి అతడు వరుసలో ఉన్నాడు. జట్టుకి అవసరమైనప్పుడల్లా ఆదుకోవడానికి సిద్ధంగా ఉంటాడు. తన వైపు చూసే ప్రతిసారీ.. బ్యాట్తోనో, బంతితోనో వెనకడుగు వేయకుండా అద్భుత ప్రదర్శనలు ఇస్తాడు. అవకాశం వచ్చిన ప్రతిసారీ జట్టు కోసం కష్టపడి మంచి ఇన్నింగ్స్లు ఆడతాడు అని అశ్విన్పై ప్రశంసలు కురిపించాడు.

# 92 ఏళ్ల భారత టెస్టు క్రికెట్ చరిత్రలో సరికొత్త అధ్యాయం

### అరుదైన ఘనతను ఖాతాలో వేసుకున్న టీమిండియా

చెన్నై: భారత క్రికెట్ జట్టు సరికొత్త రికార్డు సృష్టించింది. బంగ్లాదేశ్పై 280 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన టీమ్ఇండియా టెస్టు క్రికెట్లో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది. ఇప్పటి వరకు 580 టెస్టులు (బంగ్లాతో మ్యాచ్ను కలుపుకొని) ఆడిన భారత్.. 179 విజయాలు సాధించింది. మరో 178 ఓటములు, 222 మ్యాచ్లను డ్రా, ఒకటి టైగా ముగించింది. ఇలా పరాజయాల కంటే గెలుపులే అధికం కావడం ఇదే ప్రథమం. అత్యధిక టెస్టు విజయాలు నమోదు చేసిన నాలుగో టీమ్ భారత్ కావడం విశేషం. ఈ ప్రయాణంలో భారత జట్టు సారథ్య బాధ్యతలను 36 మంది చేపట్టారు. మొదటి కెప్టెన్ సీకే నాయుడు నుంచి ప్రస్తుత కెప్టెన్ రోహిత్శర్మ వరకు ప్రతిఒక్కరూ జట్టుని ముందుండి నడిపించి ఎన్నో విజయాలను.. మరెన్నో జ్ఞాపకాలనూ అందించారు. ఈ 92 ఏళ్లలో 314 మంది క్రికెటర్లు టెస్ట్ మ్యాచ్లు ఆడారు.



# రాజాసాబ్ పై పుకార్లు



కల్కి 2989 ఏడి రూపంలో భారీ బ్లాక్‌బస్టర్‌ని సాధించాడు ప్రభాస్. ఈ సినిమా 1000 కోట్లుపైగా వసూలు చేసింది. ఈ సంవత్సరంలో అతిపెద్ద హిట్ చిత్రం ఇది. పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్ తదుపరి రొమాంటిక్ హారర్ కామెడీ రాజా సాబ్‌లో కనిపించనున్నారు. మారుతి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఈ సినిమా గురించి చాలా పుకార్లు ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతున్నాయి. రాజా సాబ్ ఆడియో హక్కులు తక్కువ ధరకు అమ్ముడయ్యాయని ఇంతకుముందు ఒక గాసిప్ వైరల్ అయింది. అయితే ఈ నిరాధార ఊహాగానాలను టీమ్ తోసిపుచ్చింది. ఇప్పుడు ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా అక్టోబర్ 23న ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయనున్నట్టు సోషల్ మీడియాలో మరో గాసిప్ వైరల్ అవుతోంది. అయితే ఈ పుకారు కూడా నిజం కాదు. టీమ్ ఇప్పట్లో టీజర్‌ను ఆవిష్కరించే ఆలోచనలో లేదు. ఈ చిత్రం ఏప్రిల్ 2025లో పెద్ద స్క్రీన్‌లలోకి విడుదలవుతుంది. విడుదల సమయానికి దగ్గరగా మాత్రమే ప్రచార కంటెంట్ ని విడుదల చేస్తారని సమాచారం. సినిమాను దిగజార్చేందుకు రూమర్‌లు క్రియేట్ చేస్తున్నారని, తప్పుడు వార్తలను నమ్మవద్దని అభిమానులను మేకర్స్ అభ్యర్థించారు. ఎలాంటి ప్రకటన అయినా ప్రొడక్షన్ హౌస్ నుండి నేరుగా వస్తుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ రాజా సాబ్‌ను నిర్మిస్తోంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ కథానాయికలుగా నటిస్తున్నారు.

# అఖిల్ ఛాలెంజ్

హిట్ విషయంలో అక్కినేని అఖిల్ చాలా పట్టుదలతోనే కనిపిస్తున్నాడని నిన్నటి రోజున తండ్రి నాగార్జున మాటల్ని బట్టి తెలుస్తోంది. హిట్ కొట్టిన తర్వాతే అభిమానుల ముందుకొస్తానని.. అంతవరకూ తన ముఖం చూపించనని బలంగా ఫిక్సైన విషయాన్ని నాగ్ అభిమానులకు చేర వేసారు. కాబట్టి అఖిల్ ని ఇప్పట్లో అభిమానులు బయట చూడటం కష్టమేనని అర్దమవుతుంది. అఖిల్ తాతయ్య ఏఎన్నార్ శత జయంతి వేడుకల్లోనూ పాల్గొనలేదు అంటే మునుముందు ఇంకే వేడుకలో కూడా కనిపించే అవకాశం లేదు. నాగార్జున సినిమా ఈవెంట్లలోగానీ, నాగచైతన్య సినిమా ఫంక్షన్లలో గానీ ఎక్కడికి అఖిల్ హాజరు కాడని తెలుస్తోంది. చివరికి టాలీవుడ్ నిర్వహించే ఇతర ఈవెంట్లకు కూడా హాజరు కాకపోవచ్చు. ముఖ్యంగా అఖిల్ కి క్రికెట్ అంటే ఎంతో ఇష్టం. టాలీవుడ్ నిర్వహించే టోర్నీలో తప్పక పాల్గొంటాడు. కానీ ఈసారి అలాంటి ఈవెంట్లలో కూడా అఖిల్ పేస్ చూపించే అవకాశం కనిపించలేదు. కెవలం కెరీర్ పైనే దృష్టి పెట్టి పనిచేస్తున్నాడు. అఖిల్ పరాజయాలే అతన్ని ఇంతగా పట్టుదలకు దారి తీసినట్లు కనిపిస్తుంది. ఇంతవరకూ అఖిల్‌కి సరైన సౌండింగ్ హిట్ ఒకటీ లేదు. చేసిన సినిమాలు రెండు సోసోగా ఆడటం తప్ప! అక్కినేని బ్రాండ్ ఇమేజ్ ఎక్కడా మారుమోగింది లేదు అఖిల్ పరంగా. ఆ ఫ్యామిలీకి ఎలాగూ లవర్ బోయ్ ఇమేజ్ ఉంది. అఖిల్ సోలోగా సాధించింది అంటూ లేదు. ఆ మధ్య ఏజెంట్ తో ప్రత్యేకమైన గుర్తింపు చాటాలనుకున్నాడు. దాన్ని పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా డిజైన్ చేసారు. కానీ చివరి నిమిషంలో డౌట్ రావడంతో పాన్ ఇండియా రిలీజ్ ని రద్దు చేసి తెలుగు రాష్ట్రాలకే పరిమితం చేసారు. అఖిల్ కంటే ముందు వెనుక..ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చిన వారు కూడా హిట్లు కొట్టేస్తున్నారు. కానీ అఖిల్‌కి మాత్రం సాధ్యమవ్వడం లేదు. అందుకే అఖిల్ ఇప్పుడు బలమైన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మార్పు మంచిదే..పరాజయం మనిషిలో కసి పట్టుదల నింపుతుంది. కష్టపడే తత్వాన్ని రెట్టింపు చేస్తుంది. అఖిల్ లో ఇప్పుడవన్నీ మెండుగా కనిపిస్తున్నాయి. కానీ అఖిల్ చేసిన ప్రామిస్ మాత్రం అతి పెద్ద ఛాలెంజ్. దాన్ని ఛేధించి తీరాల్సిందే సుమీ.







# పవన్ కి "దేవర" స్పెషల్ థాంక్స్!

ప్రస్తుతం పాన్ ఇండియా ఆడియెన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న అవైటెడ్ చిత్రం "దేవర" కోసం అందరికీ తెలిసిందే. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా నటించిన ఈ చిత్రాన్ని దర్శకుడు కొరటాల శివ తెరకెక్కించారు. మరి భారీ యాక్షన్ తో కూడిన పీరియాడిక్ డ్రామాగా ఈ చిత్రం రిలీజ్ కి వస్తుండగా మన తెలుగు రాష్ట్రాల్లో కూడా భారీ ప్లానింగ్ లు దేవర కోసం జరుగుతున్నాయి.
అలా ఏపీ ప్రభుత్వం దేవర కోసం 27 తెల్లవారు 12 గంటలతోనే మొదటి షోస్ కి పర్మిషన్స్ ఇవ్వడమే కాకుండా టికే ధరల పెంపునకు కూడా అనుమతి ఇచ్చారు. దీనితో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అలాగే ఉప ముఖ్యమంత్రి టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కి కూడా తారక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు.
తెలుగు సినిమాకి ఇంతలా సపోర్ట్ చేస్తూ నిలిచినందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అలాగే సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ గారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టుగా దేవర విషయంలో తారక్ ఆనందం వ్యక్తం చేసాడు. దీనితో పవన్, తారక్ అభిమానులు కూడా సోషల్ మీడియాలో ఆనందం వ్యక్తం చేస్తూ దేవర కోసం ఎదురు చూస్తున్నారు.

# రక్తపాత రాజ్యంలో కుట్రలు కుతంత్రాలు



సమంత- రాజ్ అండ్ డీకే కాంబినేషన్ గురించి ఇటీవల ఆసక్తికర చర్చ సాగుతోంది. ఇంతకుముందు ఫ్యామిలీమ్యాన్ 2లో సమంతకు అవకాశం ఇచ్చిన రాజ్ అండ్ డీకే ఆ వెంటనే సిటాడెల్ ఇండియన్ వెర్షన్ హనీబన్నీ కోసం మరో అవకాశం కల్పించారు. సమంతతో భారీ షెడ్యూళ్ల కోసం కలిసి పని చేసారు. ఈ కలయిక బ్లాక్ బస్టర్ కలయిక. హనీ బన్నీ త్వరలోనే స్ట్రీమింగుకి రెడీ అవుతోంది.
ఇంతలోనే ఇప్పుడు రాజ్ అండ్ డీకేతో మరో వెబ్ సిరీస్ కోసం సమంత సర్వసన్నాహకాల్లో ఉంది. నెట్ ఫ్లిక్స్ సిరీస్ రక్త్ బ్రహ్మండ్- ది బ్లడీ కింగ్‌డమ్ పేరుతో తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. రాజ్ అండ్ డీకే బృందం ఈ సిరీస్ చిత్రీకరణను ఇప్పటికే ప్రారంభించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కోసం, రాజ్ నిర్మాణ సంస్థ ఫిల్మ్స్ పెట్టుబడులు సమకూరుస్తోంది. రాహి అనిల్ బార్వే, దీర్ఘకాల సహకారి సీతా మీనన్‌తో భాగస్వామితో కలిసి ఈ సిరీస్ ని తెరకెక్కి స్తున్నారు. ఈ సిరీస్ ఆద్యంతం రక్త పాతానికి దారి తీసే పరిస్థితులను తెరపై అద్భుతంగా ఆవిష్కరించనున్నారని సమాచారం.
రక్తపాత రాజ్యంలో కుట్రలు కుతంత్రాలు, ద్రోహాలు రక్తి కట్టిస్తాయని చెబుతున్నారు. ఫ్యామిలీమ్యాన్ తరహాలో గ్రిప్పింగ్ స్టోరీతో ఈ సిరీస్‌ని నడిపించబోతున్నారు. దీనిలో ఆదిత్య రాయ్ కపూర్, సమంతా రూత్ ప్రభు, అలీ ఫజల్, వామికా గబ్బి తదితర తారాగణం నటిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక సిరీస్ ప్రీప్రొడక్షన్ కోసం టీమ్ చాలా కష్టపడింది. ఈ సంవత్సరం ప్రారంభంలో ప్రధాన నటులు, ఆదిత్య రాయ్ కపూర్ -సమంతా రూత్ ప్రభు తమ పాత్రలను పరిపూర్ణంగా మలుచుకునేందుకు కఠినమైన కత్తి-యుద్ధ శిక్షణను తీసుకున్నారని వెల్లడించారు. ఇప్పుడు తమ పాత్రలకు తెరపై జీవం పోస్తున్నప్పుడు వారి నైపుణ్యాలకు పరీక్ష ఎదురు కానుంది. ది ఫ్యామిలీ మ్యాన్ మూడవ సీజన్ తో కలిసి రక్త బ్రహ్మండ్ ని ఏకకాలంలో చిత్రీకరించాలనే డిమాండ్ ఉంది.

# నాని డబుల్ హ్యాట్రిక్

నేచురల్ స్టార్ నాని ఫుల్ స్వింగ్ లో ఉన్న సంగతి తెలిసిందే. వరుసగా విజయాలు ఖాతాలో చేరుతున్నాయి. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారంతో హ్యాట్రిక్ సక్సెస్‌లు అందు కున్నాడు. ఈ సినిమా రిలీజ్‌కి ముందే తదుపరి ప్రాజెక్ట్‌లు లైన్‌లో పెట్టాడు. ప్రస్తు తం హిట్ ఫ్రాంచైజీ నుంచి హిట్ -3లో నటిస్తున్నాడు. అలాగే శ్రీకాంత్



ఓదెలతో రెం డవ ప్రాజెక్ట్‌గా మరో చిత్రాన్ని పట్టాలెక్కిం చాడు. రెండు సిని మాలపై భారీ అంచనా లున్నాయి. శైలేష్ కొలను హిట్ ఫ్రాంచై జీతో క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ చిత్రాల్లో తానో బ్రాండ్ అని నిరూపించాడు. అం దుకే హిట్ 3లో నేరుగా నాని హీరో అయ్యాడు. అంత వరకూ ఆ ఫ్రాంచైజీకి నాని నిర్మాతగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. ఈసారి శైలేష్ ఎలాంటి ఆసక్తికర కథ, కథనాలతో వస్తాడు? అన్న దానిపై అభిమానుల్లో సస్పెన్స్ కొనసాగుతుంది. అటు శ్రీకాంత్ సెకెండ్ ప్రాజెక్ట్ పై అంతకు మంచి ఆసక్తిగా కనిపిస్తుంది. తొలి సినిమా దసరాని 70-80 కాలంలో వెళ్లి తెరకెక్కించాడు. ఇందులో నాని ని ఊర మాస్ పాత్రలో కి తీసుకెళ్లాడు. నాని కెరీర్ లో ఓ మైల్ స్టోన్ చిత్రంగా చేసాడు. ఈ నేపథ్యంలో రెండవ చిత్రం నేపథ్యం ఎలాంటిది? అన్న దానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. అయితే ఇది ఓ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్ స్టోరీ అని లీకులందుతున్నాయి. ఇది ఓ ప్రత్యేక తెగకు చెందిన స్టోరీగా వినిపిస్తుంది. నాని దసరాని మించి మాస్ లుక్ లో కనిపిస్తాడని అంచనాలు తెరపైకి వస్తున్నాయి. కొంత వాస్తవ కథను తీసుకుని కల్పితాన్ని జోడించి తెరకెక్కిస్తోన్న చిత్రంగా వినిపిస్తోంది. ఈ కథ కోసం శ్రీకాంత్ ఏడాదిన్నర పాటు పనిచేసాడు. ఇంకే హీరో ఛాన్స్ తీసుకోకకుండా కేవలం నాని కోసమే వెయిట్ చేసి మరీ తెరకెక్కిస్తున్నాడు? అంటే కిక్కించే అంశాలు చాలా ఉంటాయనే అభిమానులు గెస్ చేస్తున్నారు. మొత్తానికి నాని లైనప్ చూస్తుంటే డబుల్ హ్యాట్రిక్ పై కన్నేసినట్లు కనిపిస్తుంది. ఈ రెండింటి షూటింగ్ ఆర్డర్ లో పడిన తర్వాత తదుపరి డైరెక్టర్ ఖరారయ్యే అవకాశం ఉంది.

# దిశా ది బెస్ట్

ప్రతిసారీ ఏదో ఒక కొత్తదనంతో ఆకట్టుకోవడం దిశా పటానీకే చెల్లింది. ఇంతకుముందు సీకే బ్రాండ్ ప్రచారకర్తగా రకరకాల డిజైనర్ లుక్స్ తో మతులు చెడగొట్టిన దిశా ఇప్పుడు మరో వాణిజ్య ప్రకటన కోసం ఇచ్చిన ఫోజులు గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి. దిశా అన్నివేళలా లుక్స్ పరంగా సంథింగ్ స్పెషల్ అందించాలని తపిస్తుంది. ఈసారి కూడా ఈ భామ ట్రెండీ లుక్‌తో కట్టి పడేసింది. ఇటీవల జైపూర్ లోని సిటీ ప్యాలెస్‌లో జరిగిన పోలో అసన్స్ ఈవెంట్‌లో రూపొందించిన ప్రకటన కోసం దిశా ఇలా సరికొత్త లుక్ లో ప్రత్యక్షమైంది. అద్భుతమైన మెరూన్ కలర్ మోనోక్రోమ్ దుస్తుల్లో దిశా ఈ వెన్యూ వద్ద మ్యాజిక్‌ను సృష్టించింది. దిశా ఫిగర్-గ్రేజింగ్ ఫిట్ అవతార్ కి తగ్గట్టు మెరూన్ కలర్ నెక్‌లైన్ బాడీసూట్ తో రియల్ స్టన్నర్ గా నిలిచింది. ఈ లుక్ చూశాక.. దిశా పటానీ పార్టీ గర్ల్ స్టైల్ ఆకట్టుకుందని అభిమా నులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇటీవలి కాలంలో యువతరాన్ని హీటె క్కించిన ది బెస్ట్ లుక్ ఇది అంటూ ప్రశంసలు కురుస్తు న్నాయి. కెరీర్ మ్యాటర్ కి వస్తే... ఇటీవలే కల్కి 2989 ఏడిలో నటించింది. ప్రభాస్ మూవీతో పాన్ ఇండియా విజయం దక్కించుకుంది. టాలీవుడ్ స్టార్ ప్రభాస్ ఈ భామకు కెరీర్ బెస్ట్ విజయాన్ని అందించాడు. ఈ చిత్రంలో దీపిక పదుకొనే కీలక పాత్రను పోషించిన సంగతి తెలిసిందే.





# పెళ్లికి రెఢీ అంటోన్నక్వీన్

వివాదాలతో నిరంతరం మీడియా హెడ్ లైన్స్ లోకొస్తోంది క్వీన్ కంగన. భాజపా తరపున పోటీ చేసి ఎంపీ అయ్యాక మరింతగా చెలరేగి కామెంట్లు చేస్తోంది. రాజకీయాలు తనకు చాలా ఇబ్బందులు క్రియేట్ చేస్తున్నా దేనికీ తలవొంచడం లేదు. కంగన నటించి స్వీయదర్శకత్వంలో తెరకెక్కించిన ఎమర్జెన్సీని రిలీజ్ కానివ్వకుండా కొన్ని సిక్కు గ్రూపులు అడ్డుకట్ట వేస్తున్న సంగతి తెలిసిందే. అదే క్రమంలో అప్పులు తీర్చుందుకు ముంబైలోని తన ఆఫీస్ కార్యాలయాన్ని కంగన అమ్ముకోవాల్సి వచ్చిందని మీడియాలో కథనాలొచ్చాయి. అదంతా అటుంచితే పరిస్థితులు ఎలా ఉన్నా కానీ కంగన తాను చేయాల్సినది చేస్తూ పోతోంది. తాజాగా కంగనా రనౌత్ తన వివాహ ప్రణాళిక గురించి వెల్లడించింది. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నుండి పార్లమెంటు సభ్యురాలు అయ్యాక తన ఆలోచన మారినట్టే కనిపిస్తోంది. తాను కూడా పెళ్లాడి ఒక కుటుంబాన్ని ప్రారంభించాలనే ఆలోచనలో ఉన్నానని క్వీన్ తాజా చాటింగ్ సెషన్‌లో తెలిపింది. నేను ఖచ్చితంగా పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాను అని న్యూస్ 18 షోలో కనిపించిన సందర్భంగా చెప్పింది. అయితే ప్రస్తుత ఎమ్‌పి టర్మ్ సమయంలో వివాహం జరుగుతుందా? అని ప్రశ్నించగా కంగనా బదులిస్తూ .. ప్రస్తుత గడువు ముగిసిన తర్వాత పెళ్లి చేసుకోవడం వల్ల ప్రయోజనం ఉండదని భావిస్తున్నాను అని అంది. పెళ్లి చేసుకోవాలనుందని కంగనా రనౌత్ బహిరంగంగా చెప్పడం ఇదే తొలిసారి కాదు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044